


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 13-07-2026 | సంపుటి - 29 | సంచిక - 51 | రూ : 4 | పేజీలు : 8


# ప్రజాతీర్పును కాలరాసే క్రూరమైన బిల్లు




- దేశంలోని ప్రతి పోలీస్ స్టేషన్ ఓ రాజకీయకుట్ర కేంద్రంగా మారే ప్రమాదం
- 130వ రాజ్యాంగ సవరణ బిల్లును పూర్తిగా ఉపసంహరించుకోవాలి
- జేపీసీకి చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

ఢిల్లీ: క్రిమినల్ కేసుల్లో అరెస్టయి వరుసగా 30 రోజులకుపైగా జైల్లో ఉంటే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు.. ఆటోమేటిక్‌గా పదవులు కోల్పోయేలా రూపొందించిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు క్రూరమైనదని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. అందుకే దాన్ని వ్యతిరేకిస్తున్నట్లు పార్లమెంటరీ సంయుక్త కమిటీ(జేపీసీ) ముందు అభిప్రాయం వ్యక్తంచేసింది. ''నైతిక సంస్కరణల్లో భాగంగా మచ్చలేని పాలన అందించేందుకు దానిని తెస్తున్నామని చెబుతున్నప్పటికీ న్యాయపరంగా దాని రూపకల్పన మాత్రం క్రూరంగా, ప్రజాస్వామ్య వ్యతిరేకంగా ఉంది. అరెస్టుల ద్వారా ప్రజాతీర్పును మార్చేలా కనిపిస్తోంది. ఈ బిల్లు రాజ్యాంగ మూల స్వరూపాన్ని దెబ్బతీసేలా.. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951కి పూర్తి విరుద్ధంగా ఉంది. ఇది సమాఖ్య వ్యవస్థను, రాష్ట్రాల సార్వభౌమత్వాన్ని పూర్తిగా కాలరాస్తుంది. రాజ్యాంగ వ్యవస్థల మధ్య ఉన్న అధికార విభజన సూత్రానికి, లా కమిషన్ 244వ నివేదికకు, సహజ న్యాయసూత్రాలకు విరుద్ధం. సరైన కారణాలున్నా, లేకున్నా ప్రత్యర్థి పార్టీలు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి, ముఖ్యమైన మంత్రులను నేరాభియోగాలపై అరెస్టు చేయించి.. దర్యాప్తు సంస్థలు నిబంధనలను సాకుగా చూపి వారు 31 రోజులు జైల్లో ఉండేలా చేస్తే ఆటోమేటిక్‌గా వారంతా పదవులు కోల్పోతారు. అంటే న్యాయవ్యవస్థ అధికారాలను పోలీసులకు బదిలీ చేసినట్లవుతుంది. ట్రయల్, శిక్ష, శాసనసభలో అవిశ్వాసం లేకుండానే వారు పదవీచ్యుతులవుతారు. ఇది నాయకత్వ శూన్యానికి దారితీసి రాష్ట్ర ప్రభుత్వం అస్థిరంగా మారుతుంది. శాసనసభలో ఒక్క ఓటు కూడా లేకుండానే ప్రభుత్వ మార్పునకు.. శాసనసభ విశ్వాసాన్ని కోల్పోకుండానే ముఖ్యమంత్రిని తరువాయి 2లో

# ఘోర అగ్నిప్రమాదం.. 27 మంది మృతి





హైదరాబాద్ : థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ నగరంలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. నగరంలోని ఒక రద్దీగా ఉండే పబ్‌లో ఒక్కసారిగా అంటుకున్న భారీ మంటల కారణంగా 27 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని నింపింది. తరువాయి 2లో




# సిసలైన ఛాంపియన్స్.. హైదరాబాద్‌దే టీజీ20 తొలి ట్రోఫీ



- ఫైనల్లో ఖమ్మంపై ఘనవిజయం
- మెరిసిన యశ్వీర్, అభిరథ్, వైష్ణవ్

హైదరాబాద్: టోర్నీ ఆరంభం నుంచీ ఆధిపత్యం ప్రదర్శించిన హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ టీజీ20 తొలి కప్పును కైవసం చేసుకుంది. ఆదివారం 158 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఈ ఛాంపియన్స్ 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. అభిరథ్‌రెడ్డి (48; 30 బంతుల్లో 6×4, 1×6), వైష్ణవ్ రెడ్డి (41 నాటౌట్; 28 బంతుల్లో 1×4, 3×6), షణ్ముఖ అశ్విన్ (36; 21 బంతుల్లో 3×4, 2×6) చెలరేగడంతో 17.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. మొదట యశ్వీర్ గౌడ్ (3/17), దేవ్ మెహతా (2/25), అజయ్‌దేవ్ గౌడ్ (2/36) విజృంభించడంతో ఖమ్మం ఏసెస్ 8 వికెట్లకు 157 పరుగులలే చేయగలిగింది. మికిల్ జైస్వాల్ (65; 39 బంతుల్లో 4×4, 4×6) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. హిమతేజ (31) పర్వాలేదనిపించాడు. తరువాయి 2లో



# రైలు బోగీ మొత్తం మీరే బుక్ చేసుకోవచ్చు.. రూల్స్ ఇవే..!

- పెళ్లిళ్లు, యాత్రల కోసం రైల్వే కోచ్‌లు బుక్ చేసుకునే సదుపాయం
- FTR పోర్టల్ ద్వారా గరిష్ఠంగా 2 కోచ్‌లు లేదా పూర్తి రైలు బుకింగ్
- ఒక్కో కోచ్‌కు రూ.50,000 సెక్యూరిటీ డిపాజిట్
- రద్దు చేసుకుంటే సమయాన్ని బట్టి ఛార్జీలు వర్తింపు

ఢిల్లీ : పెళ్లిళ్లు, విహారయాత్రలు, పుణ్యక్షేత్రాల సందర్శన లేదా కార్పొరేట్ టూర్ల వంటి ప్రత్యేక సందర్భాల్లో సమూహంగా ప్రయాణించేందుకు రైలులో ఏకంగా ఒక కోచ్‌ను లేదా మొత్తం రైలును బుక్ చేసుకునే అవకాశం ఉందని మీకు తెలుసా? ఇటీవల సోషల్ మీడియాలో ఓ జంట ఏసీ కూపేను తరువాయి 2లో

# భారత ఆర్చరీ టీమ్ కు సీఎం చంద్రబాబు అభినందనలు



- ఆర్చరీ ప్రపంచకప్‌లో రజత పతకం గెలిచిన భారత మహిళల జట్టు
- జట్టు సభ్యులకు ఏపీ సీఎం చంద్రబాబు, క్రీడా మంత్రి అభినందనలు
- ఏపీ బిడ్డ జ్యోతి సురేఖపై చంద్రబాబు ప్రత్యేక ప్రశంసలు
- ఎపెక్స్ 2036 ద్వారా క్రీడాకారులను ప్రోత్సహిస్తామన్న ముఖ్యమంత్రి
- క్రికెటర్ క్రాంతి గౌడ్‌ను అభినందించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి 2లో

# ఇరాన్ ప్రతీకార చర్యలు...

## అమెరికా స్థావరాలపై భీకర దాడులు, హర్మూజ్ మూసివేత



- మరోసారి భగ్గుమన్న పశ్చిమాసియా
- అమెరికా, ఇరాన్ పరస్పర దాడులు
- జోర్డాన్, ఖతార్, ఒమన్‌లోని యూఎస్ సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ దాడులు
- హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్టు ప్రకటన
- తమపై దాడులు పునరావృతమైతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరిక 2లో

# ముగిసిన ఎస్.జానకి అంత్యక్రియలు

## అనంతలోకాలకు గానకోకిల

- మైసూరులో ప్రభుత్వ లాంఛనాలతో ఎస్. జానకి అంత్యక్రియలు
- హెచ్‌డీ కోటె తాలూకాలోని ఫామ్‌హౌస్‌లో ముగిసిన అంతిమ సంస్కారాలు
- మహారాజా కాలేజీ గ్రౌండ్స్‌లో పార్థివదేహానికి నివాళులర్పించిన ప్రముఖులు
- వేలాదిగా తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికిన అభిమానులు 2లో



# సిసలైన ఛాంపియన్స్.. హైదరాబాద్‌దే టీజీ20 తొలి ట్రోఫీ

హైదరాబాద్: టోర్నీ ఆరంభం నుంచీ ఆధిపత్యం ప్రదర్శించిన హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ టీజీ20 తొలి కప్పును కైవసం చేసుకుంది. ఆదివారం 158 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఈ ఛాంపియన్స్ 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. అభిరథ్‌రెడ్డి (48; 30 బంతుల్లో 6×4, 1×6), వైష్ణవ్ రెడ్డి (41 నాటౌట్; 28 బంతుల్లో 1×4, 3×6), షణ్ముఖ అశ్విన్ (36; 21 బంతుల్లో 3×4, 2×6) చెలరేగడంతో 17.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. మొదట యశ్వీర్ గౌడ్ (3/17), దేవ్ మెహతా (2/25), అజయ్‌దేవ్ గౌడ్ (2/36) విజృంభించడంతో ఖమ్మం ఏసెస్ 8 వికెట్లకు 157 పరుగులలే చేయగలిగింది. మికిల్ జైస్వాల్ (65; 39 బంతుల్లో 4×4, 4×6) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. హిమతేజ (31) పర్వాలేదనిపించాడు.

ఒత్తిడిని అధిగమించి: ఛేదనలో హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ ఆరంభ ఓవర్లలో ఒత్తిడి ఎదుర్కొంది. ఫామ్‌లో ఉన్న సాయివికాస్ రెడ్డి (4) నిరాశపరచగా.. సహేంద్ర షార్ట్ థర్డ్‌లో క్యాచ్ పట్టుంటే షణ్ముఖ కూడా వెనుదిరిగే వాడే. ఆ జీవనదానాన్ని సద్వినియోగపరుచుకుంటూ అతడు దూకుడుగా ఆడాడు. ఆరో ఓవర్లో ఫోర్, సిక్స్ బాదాడు షణ్ముఖ. మరోవైపు అద్భుత ఫామ్‌ను కొనసాగిస్తూ అభిరథ్ మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ప్రతి బంతిని బౌండరీ తరలించాలని కాకుండా లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని బ్యాటింగ్ చేశాడు. పవర్ ప్లే ముగిసేసరికి ఈ ఛాంపియన్స్ 56/1తో మెరుగైన స్థితిలో నిలిచింది. భారీ షాట్‌కు ప్రయత్నించిన అశ్విన్ లాంగాఫ్‌లో చిక్కాడు. తర్వాత వేద్ రెడ్డి కట్టుదిట్టంగా బంతులేస్తూ ఈ ఛాంపియన్స్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. 10 ఓవర్లకు హైదరాబాద్ స్కోరు 81/2. 12వ ఓవర్లో ఫోర్,



సిక్స్ బాదిన అభి.. అయిదో బంతికి ఔటయ్యాడు. కాసేపటికే యశ్వీర్ (5) కూడా వెనుదిరిగాడు. ఈ దశలో పుంజుకున్న వైష్ణవ్ పెద్ద భారీ సిక్సర్లు బాది లక్ష్యాన్ని కరిగించేశాడు. ప్రణవ్ వర్మ (19 నాటౌట్) తోడుగా జట్టును విజయతీరాలకు చేర్చాడు.

విజృంభించిన యశ్వీర్, దేవ్: మొదట టాస్ గెలిచిన అభిరథ్‌రెడ్డి ఫీల్డింగ్ ఎంచుకోగా.. హైదరాబాద్ బౌలర్లు గొప్పగా బౌలింగ్ చేసి కెప్టెన్ నిర్ణయానికి న్యాయం చేశారు. ముఖ్యంగా స్పిన్నర్ యశ్వీర్ గౌడ్, పేసర్ దేవ్ మెహతా ఎంతో పొదుపుగా బౌలింగ్ చేయడమే కాక కీలక వికెట్లతో అదరగొట్టారు. అజయ్‌దేవ్ రెండో ఓవర్లోనే పరాస్ రాజ్ (3)ను ఔట్ చేసి వికెట్ల పతనం ప్రారంభించాడు. దేవ్ మెహతా ఒకే ఓవర్లో సాయికృష్ణా రెడ్డి (4), ప్రతీక్ రెడ్డి (15)లను పెవిలియన్ చేర్చి ఖమ్మం టాప్ ఆర్డర్ నడ్డి విరిచాడు. పవర్ ప్లే ముగిసేసరికి ఏసెస్ 33/3తో ఇబ్బందుల్లో పడింది. ఈ దశలో మికిల్, హిమతేజ నిలవడంతో 10 ఓవర్లకు ఖమ్మం 60/3తో కోలుకుంది. ఈ దశలో ఈ ఛాంపియన్స్ బౌలింగ్ పట్టు సడలింది. షణ్ముఖ వేసిన 11వ ఓవర్లో మికిల్, హిమతేజ చెరో సిక్స్ బాది ఇన్నింగ్స్‌కు ఊపు తెచ్చారు. అక్కడి నుంచి ఈ జోడీ స్కోరు పెంచే ప్రయత్నం చేసింది. ప్రణవ్ ఓవర్లోనూ ఈ జంట రెండు సిక్సర్లు రాబట్టింది.

## భారత ఆర్చరీ టీమ్ కు
# సీఎం చంద్రబాబు అభినందనలు

మాడ్రిడ్‌లో జరిగిన ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్ 4లో మహిళల కాంపౌండ్ టీమ్ విభాగంలో రజత పతకం సాధించిన భారత జట్టుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. జట్టు సభ్యులైన జ్యోతి సురేఖ వెన్నం, పృథికా ప్రదీప్, చికిత తానిపర్తిలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా స్పందించారు. "ఆంధ్రప్రదేశ్ బిడ్డ జ్యోతి సురేఖ వెన్నం అంతర్జాతీయ స్థాయిలో నిలకడగా రాణిస్తుండటం మాకు గర్వకారణం. ఆమె మన రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. 'ఎపెక్స్ 2036' ద్వారా జ్యోతి సురేఖ వంటి మరెందరో ఛాంపియన్లను తీర్చిదిద్దుతాం. భారత జట్టు మరిన్ని విజయాలు సాధించాలి" అని ఆకాంక్షించారు. రాష్ట్ర క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కూడా భారత మహిళల ఆర్చరీ జట్టును అభినందించారు. సెమీ ఫైనల్స్‌లో దక్షిణ కొరియాను ఓడించి ఫైనల్‌కు చేరడం గొప్ప విజయమని, రజత పతకం గెలవడం భారత ఆర్చరీ ప్రతిభకు నిదర్శనమని అన్నారు. మరోవైపు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఐదు వికెట్లు తీసి లార్డ్స్ ఆనర్స్ బోర్డ్‌పై స్థానం సంపాదించిన తొలి మహిళా క్రికెటర్‌గా నిలిచిన క్రాంతి గౌడ్‌ను అభినందించారు. ఆమె అద్భుత ప్రదర్శనతో దేశం గర్వపడేలా చేసిందని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ప్రజాతీర్పును కాలరాసే క్రూరమైన బిల్లు

దిల్లీ: క్రిమినల్ కేసుల్లో అరెస్టయి వరుసగా 30 రోజులకుపైగా జైల్లో ఉంటే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు.. ఆటోమేటిక్‌గా పదవులు కోల్పోయేలా రూపొందించిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు క్రూరమైనదని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. అందుకే దాన్ని వ్యతిరేకిస్తున్నట్లు పార్లమెంటరీ సంయుక్త కమిటీ(జేపీసీ) ముందు అభిప్రాయం వ్యక్తంచేసింది. "నైతిక సంస్కరణల్లో భాగంగా మచ్చలేని పాలన అందించేందుకు దానిని తెస్తున్నామని చెబుతున్నప్పటికీ న్యాయపరంగా దాని రూపకల్పన మాత్రం క్రూరంగా, ప్రజాస్వామ్య వ్యతిరేకంగా ఉంది. అరెస్టుల ద్వారా ప్రజాతీర్పును మార్చేలా కనిపిస్తోంది. ఈ బిల్లు రాజ్యాంగ మూల స్వరూపాన్ని దెబ్బతీసేలా.. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951కి పూర్తి విరుద్ధంగా ఉంది. ఇది సమాఖ్య వ్యవస్థను, రాష్ట్రాల సార్వభౌమత్వాన్ని పూర్తిగా కాలరాస్తుంది. రాజ్యాంగ వ్యవస్థల మధ్య ఉన్న అధికార విభజన సూత్రానికి, లా కమిషన్ 244వ నివేదికకు, సహజ న్యాయసూత్రాలకు విరుద్ధం. సరైన కారణాలున్నా, లేకున్నా ప్రత్యర్థి పార్టీలు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి, ముఖ్యమైన మంత్రులను నేరాభియోగాలపై అరెస్టు చేయించి.. దర్యాప్తు సంస్థలు నిబంధనలను సాకుగా చూపి వారు 31 రోజులు జైల్లో ఉండేలా చేస్తే ఆటోమేటిక్‌గా వారంతా పదవులు కోల్పోతారు. అంటే న్యాయవ్యవస్థ అధికారాలను పోలీసులకు బదిలీ చేసినట్లవుతుంది. ట్రయల్, శిక్ష, శాసనసభలో అవిశ్వాసం లేకుండానే వారు పదవీచ్యుతులవుతారు. ఇది నాయకత్వ శూన్యానికి దారితీసి రాష్ట్ర ప్రభుత్వం అస్థిరంగా మారుతుంది. శాసనసభలో ఒక్క ఓటు కూడా లేకుండానే ప్రభుత్వ మార్పునకు.. శాసనసభ విశ్వాసాన్ని కోల్పోకుండానే ముఖ్యమంత్రిని తొలగించడానికి దారితీస్తుంది. వరుస అరెస్టుల ద్వారా పరిపాలనలో అస్థిరత సృష్టించడానికి, ప్రభుత్వాలను కూలదోయడానికి ఈ బిల్లును రూపొందించినట్లు కనిపిస్తోంది. అరెస్టు అయిన నేత.. తర్వాత విడుదలైనా అప్పటికే జరిగిన నష్టాన్ని పూడ్చడానికి ఏమాత్రం వీలుండదు. తద్వారా దేశంలోని ప్రతి పోలీస్ స్టేషన్ ఒక రాజకీయ కుట్ర కేంద్రంగా మారే ప్రమాదం ఉంటుంది. మంత్రులను అర్హులుగా, అనర్హులుగా ప్రకటించడానికి రాజ్యాంగం ప్రత్యేక అర్హతలను నిర్ణయించలేదు. ఆర్టికల్ 102, 191 కింద ఉన్న అనర్హతలు సభలోని సభ్యులందరికీ సమానంగా వర్తిస్తాయి. ఒక మంత్రి చట్టసభ సభ్యుడిగా అనర్హుడైనప్పుడు మాత్రమే మంత్రి పదవి కోల్పోతారు. ఈ బిల్లు మాత్రం మంత్రుల అనర్హతకు పూర్తిగా కొత్త అర్థాన్ని చెబుతోంది. భారత న్యాయశాస్త్రం ప్రకారం నేరం నిరూపితమయ్యేంతవరకు అందరూ నిర్దోషులే. కానీ ఇక్కడ రిమాండే తీర్పు, నిర్బంధమే శిక్షలా మారుతోంది. ఓటరు తీర్పును కార్యనిర్వాహక వ్యవస్థ కాలరాస్తుంది. చట్టసభ విశ్వాసం ఆధారంగా ముఖ్యమంత్రి, మంత్రులు అధికారంలో కొనసాగాలి. కానీ ఇక్కడ అరెస్టు తర్వాత జరిగే పరిణామాలన్నీ పోలీసు అధికార వ్యవస్థ నియంత్రణలోకి వెళ్తాయి.

# ఇరాన్ ప్రతీకార చర్యలు...

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. తమ దేశ దక్షిణ ప్రాంతాలపై అమెరికా సైన్యం దాడులకు పాల్పడిందని ఆరోపిస్తూ ఇరాన్ తీవ్రంగా స్పందించింది. దీనికి ప్రతీకారంగా జోర్డాన్, ఖతార్, ఒమన్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఆదివారం దాడులు చేసినట్టు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) ప్రకటించింది. అంతటితో ఆగకుండా హర్మూజ్ జలసంధిని తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు మూసివేస్తున్నట్లు స్పష్టం చేసింది. తమ అధికారిక మీడియా సంస్థ సెపాహ్ న్యూస్ ద్వారా ఐఆర్జీసీ ఈ వివరాలు వెల్లడించింది. తమ దక్షిణ తీరప్రాంతాల్లోని పలు సైనిక స్థావరాలు, కమ్యూనికేషన్ టవర్లపై యూఎస్ వైమానిక దాడులు చేసిందని పేర్కొంది. దీనికి ప్రతీకారంగా మూడు దశల్లో దాడులు చేశామని తెలిపింది. మొదటి దశలో జోర్డాన్‌లోని ప్రిన్స్ హసన్ ఎయిర్‌బేస్‌ను లక్ష్యంగా చేసుకుని, అక్కడి కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను, ఎంక్యూ9 రీపర్ డ్రోన్ల హ్యాంగర్‌ను ధ్వంసం చేశామని వివరించింది. రెండో దశలో ఖతార్‌లోని అల్ ఉదెయిద్ ఎయిర్‌బేస్‌పై దాడి చేసి, కమాండ్ సెంటర్‌తో పాటు ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ నిర్వహణ కేంద్రాలను ధ్వంసం చేశామని పేర్కొంది. మూడో దశలో ఒమన్‌లోని దుక్మ్ పోర్టులో ఉన్న అమెరికా లాజిస్టికల్ కేంద్రాలపై భారీ దాడి చేశామని తెలిపింది. ఇరాన్ సైన్యం కూడా కువైట్, బహ్రెయిన్‌లలోని అమెరికా స్థావరాలపై కమికాజే డ్రోన్లతో దాడులు చేసిందని, రాడార్ సైట్లు, ఆయుధ డిపోలను ధ్వంసం చేసిందని వెల్లడించింది. అమెరికా మళ్లీ దాడులకు పాల్పడితే మరింత తీవ్రమైన ప్రతిచర్యలు ఉంటాయని ఐఆర్జీసీ హెచ్చరించింది. అమెరికా జోక్యం ఆగే వరకు హర్మూజ్ జలసంధి మీదుగా ఏ నౌకనూ

# రైలు బోగీ మొత్తం మీరే బుక్ చేసుకోవచ్చు.. రూల్స్ ఇవే..!

(మొదటిపేజీ తరువాయి)

హనీమూన్ సూట్‌గా అలంకరించిన వీడియో వైరల్ అయిన సంగతి తెలిసిందే. అయితే అది అనధికారిక చర్య కావడంతో రైల్వే శాఖ విచారణకు ఆదేశించింది. ఈ నేపథ్యంలో, చట్టబద్ధంగా, అధికారికంగా రైలు కోచ్‌లను ఎలా బుక్ చేసుకోవాలో చాలామందికి తెలియదు. దీనికోసమే భారతీయ రైల్వే 'ఫుల్ టారిఫ్ రేట్' (FTR) పేరుతో ఒక ప్రత్యేక సేవను అందిస్తోంది. IRCTC పోర్టల్ ద్వారా ఈ సేవలను పొందవచ్చు.

**FTR బుకింగ్ ఎలా చేయాలి?**

ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలనుకునే వారు ప్రయాణానికి కనీసం 30 రోజుల ముందు, గరిష్ఠంగా 6 నెలల ముందుగా IRCTC అధికారిక FTR వెబ్‌సైట్ (ftr.irctc.co.in) ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ప్రయాణ తేదీ, మార్గం, అవసరమైన కోచ్‌ల సంఖ్య వంటి వివరాలను నమోదు చేయాలి. రిజిస్ట్రేషన్ సమయంలో ప్రతి కోచ్‌కు రూ.50,000 చొప్పున సెక్యూరిటీ డిపాజిట్‌ను ఆన్‌లైన్‌లో చెల్లించాలి. ఈ మొత్తం ఒకే లావాదేవీలో చెల్లించాల్సి ఉంటుంది. పాక్షిక చెల్లింపులకు అవకాశం లేదు. రిజిస్ట్రేషన్ విజయవంతం అయ్యాక, ఒక FTR నంబర్ కేటాయిస్తారు. ఆ తర్వాత, ప్రయాణానికి కనీసం 7 రోజుల ముందుగా పూర్తి ఛార్జీని చెల్లించాల్సి ఉంటుంది.

**నిబంధనలు, షరతులు ఏమిటి?**

ఒక సాధారణ ప్యాసింజర్ రైలుకు గరిష్ఠంగా 2 కోచ్‌లను మాత్రమే అదనంగా జతచేసేందుకు వీలుంటుంది. ఒకవేళ పూర్తి రైలును బుక్ చేసుకోవాలనుకుంటే, కనీసం 18 కోచ్‌లు (రెండు SLR/జనరేటర్ కార్లతో కలిపి), గరిష్ఠంగా 24 కోచ్‌లతో బుక్ చేసుకోవచ్చు. అయితే, బుకింగ్ చేసుకున్నంత మాత్రాన కోచ్ కేటాయింపు గ్యారెంటీ కాదు. రైల్వేల కార్యాచరణ అవసరాలు, సాంకేతిక సౌలభ్యాన్ని బట్టి మాత్రమే దీనిపై తుది నిర్ణయం తీసుకుంటారు. ముందుగా రిజిస్టర్ చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇస్తారు. కోచ్‌లను జతచేయడం లేదా విడదీయడం అనేది రైలు కనీసం 10 నిమిషాలు ఆగే స్టేషన్లలో మాత్రమే సాధ్యమవుతుంది.

**రద్దు చేసుకుంటే పరిస్థితి ఏంటి?**

ఒకవేళ ప్రయాణీకులు బుకింగ్‌ను రద్దు చేసుకుంటే, కొన్ని ఛార్జీలు వర్తిస్తాయి. ప్రయాణానికి రెండు రోజుల ముందు రద్దు చేస్తే సెక్యూరిటీ డిపాజిట్‌లో 10 శాతం కోత విధిస్తారు. ఒక రోజు ముందు (4 గంటల వరకు) రద్దు చేస్తే మొత్తం ఛార్జీలో 25 శాతం, ప్రయాణానికి 4 గంటల ముందు లేదా ఆ తర్వాత రద్దు చేస్తే ఛార్జీలో 50 శాతం కోత విధిస్తారు. ఒకవేళ రైల్వే శాఖనే సాంకేతిక కారణాల వల్ల బుకింగ్‌ను రద్దు చేస్తే ఎలాంటి ఛార్జీలు వర్తించవు. ప్రయాణం ముగిసిన తర్వాత, అవసరమైన పత్రాలైన ట్రైన్ ఫోల్డర్, ప్రయాణికుల జాబితా, 'నో డ్యామేజ్' సర్టిఫికేట్‌ను 21 రోజుల్లోగా IRCTCకి సమర్పిస్తే, సెక్యూరిటీ డిపాజిట్‌ను

## ముగిసిన ఎస్.జానకి అంత్యక్రియలు
# అనంత లోకాలకు గానకోకిల

ప్రముఖ గాయని, 'గాన కోకిల' ఎస్. జానకి అంతిమ యాత్ర ముగిసింది. ఆదివారం ఆమె అంత్యక్రియలు కర్ణాటక ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో జరిగాయి. మైసూరు జిల్లా హెచ్‌డీ కోటె తాలూకాలోని ఆమె వ్యవసాయ క్షేత్రంలో కుటుంబ సభ్యులు, అభిమానుల అశ్రునయనాల మధ్య తుది సంస్కారాలు నిర్వహించారు. జానకమ్మ మనవరాలు అప్సర వైద్యుల తుది కర్మలు జరిపించారు. అంతకుముందు, జానకమ్మ పార్థివదేహాన్ని ప్రజల సందర్శనార్థం మైసూరులోని మహారాజా కాలేజీ గ్రౌండ్స్‌లో ఉంచారు. తమ అభిమాన గాయనిని కడసారి చూసేందుకు అభిమానులు, సినీ, రాజకీయ ప్రముఖులు వేలాదిగా తరలివచ్చారు. భారతీయ సంగీతానికి ఆమె చేసిన సేవలను గౌరవిస్తూ, పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు. వయో సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న 88 ఏళ్ల జానకి, శనివారం మైసూరులోని అపోలో ఆసుపత్రిలో గుండెపోటుతో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఆరు దశాబ్దాలకు పైగా సాగిన తన అద్భుత ప్రస్థానంలో తెలుగు, తమిళం, కన్నడ సహా 20కి పైగా భాషల్లో 48,000కు పైగా పాటలు పాడి ఆమె చరిత్ర సృష్టించారు. ఆమె విశిష్ట గాత్రానికి నాలుగు జాతీయ పురస్కారాలు




కూడా లభించాయి. జానకి మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సంగీత దర్శకుడు ఇళయరాజా సహా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆమె భౌతికంగా దూరమైనా, తన గాత్రంతో ఎప్పటికీ జీవించే ఉంటారని అభిమానులు భావోద్వేగానికి గురయ్యారు.

## విద్యార్థులకు సీఎం విజయ్ సత్కారం..
# టీవీకే ఆధ్వర్యంలో విద్యా పురస్కారాలు

తమిళగ వెట్రి కజగం (టీవీకే) పార్టీ అధినేత, ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ తన పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే విద్యా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా కొనసాగించనున్నారు. 10, 12వ తరగతి స్టేట్ బోర్డ్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన స్వయంగా సత్కరించనున్నారు. ఈ నెలాఖరున లేదా ఆగస్టు మొదటి వారంలో చెన్నై వేదికగా ఈ భారీ కార్యక్రమం జరగనుంది. విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ అవార్డుల ప్రదానోత్సవం జరగడం ఇదే తొలిసారి. 2023లో టీవీకే పార్టీ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించింది. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివి, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అగ్రస్థానంలో నిలిచిన మొదటి ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి, వారికి బంగారు పతకాలు, ప్రశంసా



పత్రాలు, ఇతర బహుమతులను అందజేస్తారు. ఈ వేడుకకు విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ప్రత్యేకంగా ఆహ్వానించనున్నారు. మహాబలిపురంలోని ఒక ప్రైవేట్ వేదికపై ఈ కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం ఉంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. అర్హులైన విద్యార్థులను గుర్తించి, వారిని కార్యక్రమానికి తీసుకువచ్చే బాధ్యతలను పార్టీ జిల్లా కార్యదర్శులకు అప్పగించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఎన్నికల్లో పార్టీ విజయం సాధించిన నేపథ్యంలో ఈ కార్యక్రమం నిలిచిపోవచ్చనే ఊహాగానాలు వెలువడినప్పటికీ, ఇది ప్రభుత్వ అధికారిక కార్యక్రమం కాదని, కేవలం టీవీకే పార్టీ తరపున వ్యక్తిగత చొరవతోనే కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమ తేదీ, వేదికకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు.

# ఘోర అగ్నిప్రమాదం.. 27 మంది మృతి

హైదరాబాద్ : థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ నగరంలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. నగరంలోని ఒక రద్దీగా ఉండే పబ్‌లో ఒక్కసారిగా అంటుకున్న భారీ మంటల కారణంగా 27 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసు బలగాలు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించాయి. ప్రమాద తీవ్రత దృష్ట్యా థాయ్‌లాండ్ ప్రధాన మంత్రి అనుతిన్ చార్న్‌విరాకుల్ స్వయంగా ఘటనా స్థలానికి చేరుకుని, అక్కడ జరుగుతున్న సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ అగ్నిప్రమాదంలో ఇప్పటికి వరకు 27 మంది మరణించినట్లు అధికారులు ధృవీకరించారు. అలాగే మంటల్లో చిక్కుకుని గాయపడిన మరికొంత మందిని అత్యవసర చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రులకు తరలించామని, వారికి మెరుగైన వైద్యం అందుతోందని మీడియాకు వెల్లడించారు. పబ్‌లో మంటలు చెలరేగడానికి దారితీసిన ఖచ్చితమైన కారణాలపై అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు.

# అరుణోదయ నాగన్న జ్ఞాపకార్థం పచ్చని మొక్కల ప్రసాదం

* **హరిత మిత్ర అవార్డు గ్రహీత ధైద వెంకన్న**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : ప్రజా కళాకారుడు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు. అమరవీరుడు నాగన్న స్మారకార్థం జిల్లా కేంద్రమైన మహబూబాబాద్ పట్టణంలోని ముదిరాజ్ భవన్ నందు నిర్వహించిన సంతాప సభ భావోద్వేగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక కార్యకర్త, హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న పాల్గొని నాగన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాగన్న స్మృత్యర్థం సభా ప్రాంగణంలో మొక్కలు బహుకరించి ఆయన ఆశయాలకు ప్రతీకగా పచ్చదన సందేశాన్ని చాటారు.ఈ సందర్భంగా దైద వెంకన్న మాట్లాడుతూ అరుణోదయ నాగన్న తన పాటలు,కళారూపాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపి సమాజ మార్పుకు విశేష కృషి చేశారని కొనియాడారు. "ప్రకృతిని ప్రేమించడం, సమాజాన్ని సంరక్షించడం కూడా నాగన్న ఆశయాలలో భాగమే. అందుకే ఆయన స్మారకార్థం మొక్కలు బహుకరించాం. పచ్చని చెట్లే నాగన్నకు మనం అందించే నిజమైన నివాళి" అని వెంకన్న పేర్కొన్నారు.ఈ సంతాప సభలో కవి, రచయిత యోచన, ప్రజా గాయకుడు కొమిరె వెంకన్న, న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ కె గోవర్ధన్, జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య, జిల్లా నాయకులు కామ్రేడ్ హలావత్ లింగ్యా స్థానిక ప్రజా సంఘాల నాయకులు, మేధావులు,అరుణోదయ కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొని నాగన్న సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు.

# కుసుమ వారి గూడెం ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట పట్టణంలోని 8వ వార్డు కుసుమ వారి గూడెం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన నూతన బోర్‌ను ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించాలనే లక్ష్యంతో ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, 8వ వార్డు కౌన్సిలర్ పోతురాజు ఇందు శ్రీ అనిల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొండికత్తి వెంకటేశ్వర్లు, గంగ లింగా రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి,ధారవత్ వీరన్న నాయక్, చింతమళ్ల రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ నాయుడు, తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, బండారు వెంకన్న, నాగేల్లి అరుణ్ కుమార్, పడిదల రవి, 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణం పూర్తి చేయాలి




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ మున్సిపాలిటీ 6వ వార్డు బేతోలు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రము గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలనే సంకల్పంతో 16 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వంలో మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే మాలోత్ కవిత బేతోలు గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సెంటర్ కు నూతన భవనం మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. అప్పటి గుత్తేదారి స్లాబ్ వరకు భవన నిర్మాణ పనులు చేసి వదిలేశారు.కనీస వసంతులు, ప్రహరీ గోడ నిర్మించక భవనం నిరుపయోగంగా ఉంది. ప్రభుత్వాలు మారిన మరమ్మతు చేసి కనీస సౌకర్యాలు కల్పించి ప్రారంభించే వారు కరువయ్యారు.భవనం చుట్టూ ముళ్ల పొదలు,పిచ్చి చెట్లు మొలిచి చెత్తాచెదారంతో నిరూపయోగంగా మారింది. వైద్య ఆరోగ్య శాఖ బేతోలు గ్రామ ఆరోగ్య ఉప కేంద్రాన్ని అద్దె భవనంలో ఏర్పాటు చేసి విధులు నిర్వహిస్తున్నారు. కానీ ప్రభుత్వ భవనం పూర్తి చేసి ప్రారంభించ లేక పోతున్నారు.అంటే ప్రభుత్వాలు ఆ శాఖ అధికారులు ఎంత నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థమౌతుంది. ఈ సమస్య పై ఇదివరకు సంబంధించిన అధికారులకు జనవరి 27,2025.గ్రీవెన్స్ లో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అయినా ఇంతవరకు ఎలాంటి స్పందన లేదు. అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పిహెచ్చి భవనాన్ని పునరుద్ధరించి ప్రజలకు వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

# వలిగొండలో ఎరువులు, విత్తనాల దుకాణాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



వలిగొండ, ప్రజాస్ఫూర్తి : రైతులకు ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. వలిగొండ మండల కేంద్రంలోని గ్రోమోర్ ఎరువులు, విత్తనాల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దుకాణంలో అందుబాటులో ఉన్న యూరియా, డి.ఏ.పీ.తో పాటు ఇతర ఎరువుల నిల్వల వివరాలను దుకాణ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం షాపులో యూరియా, డి.ఏ.పీ. ఎంత మేరకు నిల్వ ఉందో, ఇప్పటివరకు రైతులకు ఎంత మేరకు విక్రయించారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు నేరుగా దుకాణానికి వచ్చి ఎరువులు కొనుగోలు చేస్తున్నారా లేదా ఫర్టిలైజర్ యాప్‌లో ముందస్తుగా బుక్ చేసుకున్న వారికి మాత్రమే విక్రయిస్తున్నారా అనే విషయాన్ని స్వయంగా ఫర్టిలైజర్ యాప్‌లో పరిశీలించి ధృవీకరించారు. ఎరువుల విక్రయాల్లో పూర్తి పారదర్శకత పాటించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఏ పంటల సాగు కోసం ఎక్కువగా విత్తనాలు కొనుగోలు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నీనో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులు వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల పత్తి, కందులు, ఇతర ప్రత్యామ్నాయ పంటలఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించేలా విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. యూరియా కోసం మీ సేవ ద్వారా రైతులు ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, నిల్వలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎలాంటి కృత్రిమ కొరత లేదా అక్రమ నిల్వలు జరగకుండా నిరంతరం తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ నాయక్ మండల వ్యవసాయ అధికారి అంజలీదేవి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



వలిగొండ, ప్రజాస్ఫూర్తి : వలిగొండ మండలం నాగారం గ్రామంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఆదివారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలో ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లు, బూత్ స్థాయి అధికారుల పనితీరును పరిశీలించి, సర్వే విధానంపై ఆరా తీశారు. ఒక్కో ఫారాన్ని పూర్తి చేయడానికి ఎంత సమయం పడుతోందని, ఒక్కో బృందానికి ఎన్ని ఇళ్లను కేటాయించారని, ఇప్పటి వరకు ఎన్ని ఇళ్లలో సర్వే పూర్తి చేశారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని సూచించారు. ప్రతి ఫారాన్ని అత్యంత జాగ్రత్తగా, పూర్తిస్థాయిలో నింపాలని అధికారులకు ఆదేశించారు. ఓటర్ల వివరాల నమోదు ప్రక్రియలో ఖచ్చితత్వం పాటించాలని, ప్రతి ఇంటిని తప్పకుండా సందర్శించి అర్హుల వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం సర్వేను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ నాయక్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్ అండ్ బి శాఖను దేశంలోనే నంబర్‌వన్ తీర్చిదిద్దుతాం

* **రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



నల్లగొండ,ప్రజాస్ఫూర్తి : రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖను అన్ని రంగాల్లో నంబర్‌వన్ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా ,నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని నార్కట్‌పల్లి మండల కేంద్రంలో 76 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నార్కట్‌పల్లి-మునుగోడు సేతుబంధు (సీఆర్ఐ) రైల్వే ఓవర్‌బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెరుగైన రహదారులు, వంతెనలు, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షితమైన రవాణా వ్యవస్థను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలోనే ధాన్యం అత్యధికంగా పండించిన జిల్లా నల్గొండ జిల్లా అని అన్నారు.నార్కట్‌పల్లి-మునుగోడు రహదారి అభివృద్ధి పనుల్లో స్థానిక రైతుల భూములకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేసి నార్కట్‌పల్లి ప్రాంతాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి అనే రెండు లక్ష్యాలతో ముందుకు సాగుతోందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. నార్కెట్ పల్లి మండలంలో 600 కోట్లతో హ్యాం రోడ్లను,4000 కోట్లతో రాష్ట్రంలో అన్ని రోడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు .2028లో ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం పూర్తి చేసి నార్కట్పల్లి మండల ప్రజలకు తాగునీరు, సాగు నీరు అందిస్తామని చెప్పారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడారు.ఈ సమావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్, సేతు బందు సిఆర్ఐఎఫ్ చీఫ్ వసంత నాయక్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు .

# అపరిశుభ్ర మాంసం విక్రయాల పై మున్సిపల్ అధికారుల కొరడా

* **జనగామ లో తనిఖీలు.. వ్యాపారికి రూ. లక్ష జరిమానా**



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కేంద్రంలో అపరిశుభ్ర పరిస్థితుల్లో మాంసం విక్రయిస్తున్న దుకాణాల పై అధికారులు చర్యలు ప్రారంభించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆదివారం పట్టణంలో మున్సిపల్ కమిషనర్ రాజ శేఖర్ రెడ్డి నేతృత్వంలో అధికారులు మటన్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు..తనిఖీల్లో అనుమతు లు లేకుండా వధలు నిర్వహించడం, పరిశుభ్రత ప్రమాణాలు పాటించకపోవడం, నిబంధనలకు విరుద్ధంగా మాంసం విక్రయించడం గుర్తించిన నే పథ్యం లో పట్టణానికి చెందిన ప్రముఖ మాంసం వ్యాపారి కరణ్ కు రూ.1 లక్ష జరిమానా విధించారు. పశువైద్య శాఖ లేదా సంబంధిత అధికారుల అనుమతి తో, ఆరోగ్య పరీక్షలు పూర్తి చేసిన గొర్రె లు, మేకల మాంసాన్నే విక్రయించాలని అధికారులు సూచించారు. పరిశుభ్రత పాటించని వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజా ఆరోగ్యానికి హాని కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా రఘునాథపల్లి, నర్మెట, లింగాలఘణపురం, స్టేషన్ ఘన్‌పూర్, బచ్చన్నపేట మండల కేంద్రాలు, గ్రామాల్లో కూడా అపరిశుభ్ర మాంసం విక్రయాలపై ఇప్పటికే ఫిర్యాదులు వచ్చినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# విద్యానగర్ కాలనీలో నూతనంగా వారాహి స్టీల్ షాప్ ప్రారంభం



కొత్తగూడెం , ప్రజాస్ఫూర్తి : కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ గ్రామమునందు ప్రధాన రహదారి వెంబడి మాస్టర్ ఈకే విద్యాలయం ఎదురుగా వారాహి స్టీల్స్ షాపు ను నిర్వాహకులు సమక్షంలో విద్యానగర్ కాలనీ సర్పంచ్ భూక్య శాంతి శ్రీ , ఉపసర్పంచ్ వాసిరెడ్డి మురళి రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలతో పాటు నిర్వాహకులు , శ్రేయోభిలాషులు పాల్గొన్నారు .

# ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన సేవా కార్యక్రమం



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన సాయం సురేష్ కుటుంబాన్ని హ్యూమానిటీ హెల్పర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మిడిదొడ్డి తిరుపతి, తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం. ఆదివారం వారి నివాసంలో కలిశారు. ట్రస్ట్ ఫౌండర్ తిరుపతి మాట్లాడుతూ పాయం సురేష్ కుటుంబానికి మానవతా దృక్పథంతో వారి కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రెండు నెలలకు సరిపడా సరుకులు, 50 కేజీల బియ్యం, పాయం సాత్విక్ చదువుకోవడానికి కావలసిన నోట్స్, బ్యాగ్, పెన్స్, తదితర వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మారేపల్లి వెంకట్ మాట్లాడుతూ అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అప్పాని శంకర్రావు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఉద్యోగుల సంఘ సెక్రటరీ గుడిపాటి రామకృష్ణ, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల.. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

- **నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం**
- **ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: నిరుపేదల సొంతింటి కల.. నిజం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామంలో ఊదరి సుశీల గోపాల్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సర్పంచ్ జువ్వి నర్సింహ్మా హాజరై ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జువ్వి నర్సింహ్మా మాట్లాడుతూ నిరుపేదలకు సొంత ఇంటి కల, కలగా ఉండకూడదనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకం ప్రవేశ పెట్టిందన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరైందన్నారు. ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకొని ఊదరి సుశీల గోపాల్ దంపతులు గృహప్రవేశం చేయడం సంతోషంగా ఉందన్నారు. పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, నిరుపేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. గ్రామంలోని ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానన్నారు. గృహప్రవేశం చేసిన అనంతరం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాచకొండ భార్గవ్, జీడిముడ్ల శోభ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, మాజీ వార్డు సభ్యుడు రాచకొండ వెంకటేశం, చెన్నోజు విజయ్ చారి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఊదరి నర్సింహ, ఊదరి స్వామి, ఊదరి రవి, ఐతరాజు శ్రీకాంత్, వల్లబోతు నరేష్, కొంతం మధు, జంగం సందీప్, వల్లబోతు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్ ఫారాలు పూరించి సహాయం చేస్తున్న యూత్



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : అల్ అన్సార్ యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ లోని ఈద్గా బజార్ లోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో వారం రోజులుగా ఈ ప్రక్రియను కొనసాగిస్తున్నారు.ముఖ్యంగా ఈద్గా బజార్ కు చెందిన నయీమ్ ఎంతో ఓపికతో, అత్యంత శ్రద్ధ తీసుకొని వచ్చినవారందరిని ఫారాలునింపడంతో అందరి మన్ననలు పొందుతున్నాడు. యూత్ అధ్యక్షులు నదీం ఇంతియాజ్ ఖాన్ మిగతా వారికి సలహా సూచనలు అందజేస్తూ ఈ ఫారాలు నింపడంలో తోడ్పడుతున్నారు.ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు ఈ ప్రక్రియ కొనసాగుతోందని, మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఎవరైనా సరే వచ్చి, మా సేవలు వినియోగించుకోవాలని నయీమ్ నదీమ్ కోరారు. సోహెల్, ఆసీఫ్, మోయిన్, తాజ్ ,నవాజ్ ,మహబూబ్ అలీ, రుహాన్, ముజాహిద్,అద్నాన్ ఖాన్ తదితరులు ఈ ప్రక్రియలో పాల్గొంటున్నారు. తెలంగాణ ముస్లిం సంఘాల జేసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అహ్మద్ ఖాన్, ఈద్గాకమిటీ అధ్యక్షులు అసద్ అలీ ఖాన్, ఉమర్ ఫారూఖ్ మస్జిద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అజీజ్ వీళ్ల సేవలను అభినందించారు.

# నేడే జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

*** జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా : జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఈ కార్యక్రమా నిర్వహణ పై జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ జిల్లాలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జూలై 13 జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం (నేషనల్ డీ వార్మింగ్ డే) సంధర్భంగా 119 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలన్నారు.ఇప్పటికే ఈ కార్యక్రమానికి సంభందించిన ట్రైనింగ్ లను పి.హెచ్.సి.లలో పూర్తి చేశామని, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాఠశాలలు, కళాశాలలలో ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అవగాహన కల్పిస్తున్నారని, జిల్లాలో119 సంవత్సరాల పిల్లలు 181425 వుండగా 236400 అల్బెండజోల్ మాత్రలు సిద్ధంగా ఉంచామని, అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సరిపడ మాత్రలను పంపించామని, ఉదయం స్కూల్ లో ప్రార్థన చేసిన తర్వాత పిల్లలకు చేతుల పరిశుభ్రత, అల్బెండజోల్ మాత్రల గురించి తెలియజేయాలన్నారు. ఈ నెల 13వ తేదీన మాత్రలు వేసుకోని పిల్లలకు ఈ నెల 20 న మాపప్ కార్యక్రమం. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు , ఆశ కార్యకర్తలు పాఠశాలల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.అల్బెండజోల్ మాత్ర కడుపులో పెరిగే నులిపురుగులను నిర్మూలిస్తుంది. పిల్లలలో మంచి ఎదుగుదలతో పాటు చురుగ్గా, మానసిక శారీరక ఆరోగ్యంగా వుంటారు. అల్బెండజోల్ వల్ల పిల్లలకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. నిపుణులైన పిల్లల వైద్యుల సేవలు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. గోర్లు శుభ్రంగాను, చిన్నవిగా వుండాలని, శుభ్రమైన నీటినే త్రాగాలని,తినే పదార్థాలపై మూతలు పెట్టాలని, పండ్లు కూరగాయలను శుభ్రమైన నీటితో కడగాలని, భోజనం చేసేముందు, మరుగుదొడ్డిని ఉపయోగించిన తరువాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, బహిరంగ మల విసర్జన చేయరాదన్నారు. మరుగుదొడ్డిని ఉపయోగించాలని,పాదరక్షలు ధరించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కడుపులో నులి పురుగులు వుంటే పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, అలసట, శారీరక మానసిక అభివృద్ధి సరిగ్గా ఉండకపోవడం, ఆకలి లేకపోవడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు, బలహీనత, బరువు తగ్గడం మొదలైన అనేక సమస్యలు వుంటాయని, నులిపురుగుల నిర్మూలన వల్ల చదువులు, ఆట పాటల్లో చురుగ్గా వుండడం , మెరుగైన రక్తహీనత, మెరుగైన పోషకాహార స్థితి, పాఠశాలలో మెరుగైన హాజరు మొదలైన అనేక ప్రయోజనాలు వున్నందున ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, వొకేషనల్ కళాశాలలు, రిహాబిలిటేషన్ సెంటర్లు, రెస్క్యూ హోమ్స్, లేబర్ , మైగ్రెంట్, స్ట్రీట్ చిల్డ్రన్ హోమ్స్ , చైల్డ్ కేర్ హోమ్స్ , అనాధ ఆశ్రమాలు , అంగన్వాడి సెంటర్లు అన్నీ చోట్ల వుండే పిల్లల కోసం ఆక్షన్ ప్లాన్ సిద్ధం చేసి పర్యవేక్షణ చేస్తున్నామని,మీ పిల్లలను నులిపురుగుల నుండి రక్షించాలని, 13 తేది నాడు అల్బెండజోల్ మాత్రలు వేసుకోని పిల్లల కోసం 20 వ తేది నాడు మాపప్ కార్యక్రమం నిర్వహిస్తామని, జిల్లా అధికారులు , మీడియా , ప్రభుత్వ , ప్రైవేట్ విద్యా సంస్థలు, తలిదండ్రులు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ అన్నారు.

## గిరిగేట్ పల్లి లో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి



వికారాబాద్, ప్రజాస్ఫూర్తి :వికారాబాద్ పట్టణంలోని గిరిగేట్ పల్లి లో ఇందిరమ్మ ఇంటిని వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి ప్రారంభించారు.అలాగే అమ్రాది కాలనీ లో జరిగిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులను అభినందించారు. వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆశీస్సులతో చైర్ పర్సన్ అనన్య సహకారంతో పేదలకు సొంత ఇంటి కల నిజమవుతుంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం" అని తెలిపారు.పేదల కల సాకారం అవుతున్నందుకు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు నాయక్ సోషల్ మీడియా నందు .వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ కార్యదర్శి కిందొడ్డి అంజయ్య . రెడ్డి శేఖర్ . శ్రీనివాస్ యాదవ్ .తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి

*** రాష్ట్ర కార్మిక, గనులు, భూగర్భ వనరుల శాఖా మంత్రి గడ్డం వివేక్**



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే రాజ్యాంగాన్ని రూపొందించి ప్రతి భారతీయుడికి సమాన హక్కులు, సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమాన అవకాశాలు కల్పించారని, ఆయన ఆశయాలను ప్రతీ ఒక్కరు ఆచరణలో పెట్టాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, పరిశ్రమలు, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. చుంచుపల్లి మండలం నందా తండా గ్రామపంచాయతీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. తొలుత పోస్టాఫీస్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం భారీ ర్యాలీగా హౌజింగ్‌బోర్డుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించి, అంబేద్కర్ ఆశయాలను నిత్యజీవితంలో ఆచరణలో పెట్టినప్పుడే సమానత్వ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అంబేద్కర్ విగ్రహ స్థాపన కమిటీ సభ్యులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. షాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, చుంచుపల్లి సర్పంచ్ వీరన్న, విద్యానగర్ ఉపసర్పంచ్ వాసిరెడ్డి మురళి, కమిటీ అధ్యక్షుడు తుంపూరి శివ, కార్యదర్శి తాండ్ర వెంకటేశ్వర్లు, సభ్యులు శనగ వెంకటేశ్వర్లు, గొనె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ గ్రామ పంచాయతీకి ఎలక్ట్రిక్ పారిశుద్ధ్య వాహనాన్ని అందజేసిన ఎమ్మెల్యే



వలిగొండ, ప్రజాస్ఫూర్తి : గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వలిగొండ గ్రామ పంచాయతీకి ఎలక్ట్రిక్ పారిశుద్ధ్య వాహనాన్ని అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వాహనం వినియోగం వల్ల గ్రామ పంచాయతీపై ఇంధన, నిర్వహణ వ్యయ భారం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు జానకి రాముడునాయకులు గంగాపురం సతీష్ గౌడ్, ఎమ్మె లింగస్వామి పబ్బు సురేందర్ కొండూరు సాయివార్డ్ నెంబర్ బత్తిని నాగేష్‌గౌడుయి ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు

## గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

**– మంత్రి వివేక్‌కు ఎల్‌హెచ్‌పీఎస్ వినతి**



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: ఏజెన్సీ చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకట్ స్వామికి లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. కొత్తగూడెం విచ్చేసిన మంత్రిని పోస్టాఫీస్ సెంటర్‌లో కలిసి వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా ఎల్ హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ మాట్లాడుతూ ఏజెన్సీలో గనులు, ఇసుక రీచులు, ఏజెన్సీ ప్రాంతాలలో ఇసుక తవ్వకాలు, విక్రయాలు స్థానిక గిరిజనులతోనే చేపట్టాలని కోరారు. 1997లో సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక సమతా తీర్పు అమలు చేయాలని అన్నారు. ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనతోనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ భూక్యా మంగిలాల్ నాయక్, మోహన్ నాయక్ సంతోష్ నాయక్, నవీన్ నాయక్‌లు పాల్గొన్నారు,

## అంగన్వాడీల హక్కుల సాధనకు పోరాటాలే శరణ్యం

**: సాబీర్ పాషా**




ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: అంగన్వాడీల హక్కుల సాధనకు రాజీలేని పోరాటాలే శరణ్యమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా స్పష్టం చేశారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రను ఆదివారం భద్రాచలంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్‌తో కలిసి సాబీర్ పాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా మన్యం వీరుల చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అరుణ పతాకాలతో అంగన్వాడీలు, ఏఐటీయూసీ నాయకులు కదం తొక్కారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో రెడ్డి అరుణ, గోనె మణి అధ్యక్షతన జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ అంగన్వాడీల సేవలను ప్రభుత్వం గుర్తించడం లేదని మండిపడ్డారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నిత్యం సేవలందిస్తున్న అంగన్వాడీలపై సంబంధం లేని అదనపు విధులను మోపడం వెట్టిచాకిరీ చేయించడమేనన్నారు. సమస్యల పరిష్కారానికి చర్చల పేరుతో కాలయాపన చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అంగన్వాడీల పోరాటానికి సీపీఐ, ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన ప్రకటించారు. రెండు రోజులపాటు సాగే పాదయాత్ర తొలి రోజు భద్రాచలం మీదుగా సారపాక బూర్గంపాడు పాల్వంచ మండలంలోని జగన్నాధపురం వరకు సాగింది. సారపాకలో ఐటిసి కార్మిక సంఘాల నాయకులు హరిప్రసాద్, పోటు రంగారావు, నాగభూషణం సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయి ఈశ్వరి, కార్యదర్శి నండూరి కరుణకుమారి, రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ సీతామహాలక్ష్మి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శులు సింగు నరసింహారావు, నరాటి ప్రసాద్, సిపిఐ, ఎఐటియుసి, మహిళా సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సంచార జాతుల అభ్యున్నతికి పాటుపడాలి

*** ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ అలా శ్రీనివాసరెడ్డి**




ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : సమాజంలోని సంచార తెగలు జాతుల వారు ఎంతో వెనుకబడి ఉన్నారని వారి అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ అలా శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. సంచార తెగల సంక్షేమ సమితి తెలంగాణ ప్రాంతం ఆధ్వర్యంలో స్థానిక మామిళ్ళ గూడెంలోని ఆర్ఎస్ఎస్ మాధవ నిలయంలో " ఆదివారం విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం" నిర్వహించారు. సంచార జాతుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పీటల స్వర్ణకుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంచార తెగల జాతుల వారు సమాజంలో ఎంతో వెనుకబడి ఉన్నారని అన్నారు. విద్యారంగంలో మరింతగానో వెనుకబడి ఉన్నారన్నారు. ఆ జాతి విద్యార్థినీ విద్యార్థులను అన్ని రంగాలను తీర్చిదిద్దేందుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా వక్తలు మాట్లాడుతూ సంచార తెగలకు చెందిన విద్యార్థుల విద్యా వికాసానికి, వారి సంక్షేమానికి ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు ఎంతో దోహదపడతాయని, సమాజంలో వారి ఉన్నతికి అందరూ చేయూతనందించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలను బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం విభాగ సంచాలకులు గుమలాపురం ముత్తయ్య, సంచార తెగల సంక్షేమ సమితి ప్రచారక్ సువీర్ జి, కన్వీనర్ సిద్ద రాఘవేంద్ర, కో కన్వీనర్ రెండు శంకర్, సమితి ప్రముఖ నాయకులు మరియు ప్రతినిధులు కె లక్ష్మీనారాయణ, చెవ్వ చిత్తరంజన్, మిట్టపల్లి చిరంజీవి, ఆవుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అరుణోదయ నాగన్న సంతాప సభ




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ముదిరాజ్ సంఘం భవన్లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నాగన్న సంతాప సభకు పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు గోవర్ధన్, ప్రజాకవి యోజన ప్రసంగిస్తూ ఎమర్జెన్సీ చీకట్లను చీల్చుకుంటూ సైరన్ మోతై గర్జించిన ధిక్కార గళం నాగన్నదని, విప్లవోద్యమ పాటలు పద్యాలు, బుర్రకథ, ఒగ్గు కథ..అది ఏ కళారూపమైనా నాగన్న నోట రక్తి కట్టాల్సిందేనని, ఎమర్జెన్సీ కాలంలో రాజ్యపు బూటకపు ఎన్కౌంటర్ కు బలైన శ్రీపాద శ్రీహరి జన్మస్థలమైన రాజారంలో పుట్టిన నాగన్న ఆయన వారసత్వాన్ని స్వీకరించి ఎమర్జెన్సీ ముగిసిన వెంటనే ఉన్న ఊరునిడిచి ఉద్యమ గానమై ఊరూరు తిరిగాడని వారన్నారు. ఈ సభలో ప్రజాకవి వాగ్గేయకారుడు కొమిరె సాకి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఇడంపాక శ్రీశైలం, అరుణోదయ జిల్లా కార్యదర్శి చారి హరీష్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, మోకాళ్ళ మురళీకృష్ణ, హలావత్ లింగ్యాలు ప్రసంగించారు. సభకు ముందుగా నాగన్న స్మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు జడ సత్యనారాయణ, గుగులోత్ సక్రు, ఊడుగుల లింగయ్య, పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామా పాపయ్య ,బట్టు చైతన్య పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు మునగాల మహేష్, జిల్లా కార్యదర్శి బోనగిరి మధు, ఐ ఎఫ్ టు యు జిల్లా అధ్యక్షుడు పర్వత కోటేష్, ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవాధ్యక్షుడు బూర్క వెంకటయ్య, టి పి టి ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మైస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి కామ్రేడ్ నోముల రామిరెడ్డి ఆశయాలను సాధిద్దాం

*** సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మటూరి బాలరాజు**

వలిగొండ, ప్రజాస్ఫూర్తి : అమరజీవి కామ్రేడ్ నోముల రాంరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని సీపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు అన్నారు. ఆదివారం వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో నోముల రామి రెడ్డి 20వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నోముల జంగారెడ్డి, మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్,శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు భీమనబోయిన జంగయ్య,మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ,సిపిఎం నాయకులు అంగిడి దేవేందర్ రెడ్డి,ఏనుగు ప్రభాకర్ రెడ్డి, మల్లారెడ్డి,వివిధ పార్టీల నాయకులు తాడూరి లింగస్వామి,కోలన్ రామిరెడ్డి,మంద నరసింహ,జక్కుల వెంకటేష్, ఉండ్రాటి వెంకటేష్,నోముల మహేందర్ రెడ్డి,రామిరెడ్డి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట హోటల్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేటలో హోటల్ యజమానులు ఐకమత్యంతో పనిచేస్తూ అసోసియేషన్ ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక స్టార్ బ్యాంకెట్ హాల్ లో సూర్యాపేట హోటల్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. తాజా మాజీ అధ్యక్షులు జానకిరాములు (బ్లూసి హోటల్) అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి రామమూర్తిలు మాట్లాడుతూ అసోసియేషన్ బలంగా ఉన్నప్పుడే హోటల్ యజమానుల సమస్యలు పరిష్కారం అవుతాయని, అందుకోసం ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట హోటల్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా పానుగంటి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చీర్యాల నరేష్, కోశాధికారి గా వనం మురళీకృష్ణ, ఉపాధ్యక్షులుగా రమేష్ శెట్టి, లతీఫ్ , ప్రచార కార్యదర్శులు గా రాము, దయాకర్, గిరి, శ్రీనివాసులును ఎన్నుకున్నారు. కార్యదర్శి గా సాంబయ్య, మధు కమిటీ సభ్యులుగా ప్రవీణ్, బాబా, పవన్, సుధా కిషోర్, వెంకటేశ్వర్లు, సాయి, లక్ష్మణ్, లింగం, రాఘవ శెట్టి, సైదులు, హరిప్రసాద్ నాగరాజు, సలహాదారులుగా సింగరికొండ రవీందర్, పాండయ్య, ప్రభాకర్ పరమేష్, రాము, సతీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## భువనగిరి–చిట్యాల నాలుగు లేన్ల రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : రామన్నపేటలో ఆదివారం స్టేజ్ -1, ప్యాకేజ్ - 2/7లో భాగంగా రూ.339.59 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 109.3 కిలోమీటర్ల పొడవైన రహదారుల అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర రహదారులు, భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా భువనగిరి నుండి చిట్యాల వరకు రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించే నిర్మాణ పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డినకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి పనులను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, భువనగిరి–చిట్యాల నాలుగు లేన్ల రహదారి కోసం ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని, రహదారి పూర్తయితే జిల్లాలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం తగ్గి, ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.దశాబ్దాలుగా ఈ రహదారి విస్తరణ కోసం ప్రజలు ఎదురుచూస్తుండగా, ప్రజా ప్రభుత్వం ఆ కోరికను నెరవేరుస్తుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, రహదారి భద్రత మెరుగుపడి, రవాణా సౌకర్యాలు విస్తరించి, ప్రాంతీయ వాణిజ్యం, వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఊపు లభించనుంది. అలాగే వాణిజ్య, పారిశ్రామిక, వ్యవసాయ రంగాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ఆయన మరింత చురుకుగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాం

* **టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వత్తమ రెడ్డి**




ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: ఉద్యోగ విరమణ తప్పనిసరి చేసిన సేవలే గుర్తింపునిస్తాయని, కార్మికుల హక్కుల సాధనలో పి. శ్రీనివాస్ రెడ్డి సేవలు ఎనలేనివి.తెలంగాణ ఉద్యమంలోనూ ఆయన పాత్ర అమోఘమని టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వత్తమ రెడ్డి కొనియాడారు. ఆదివారం మెదక్ పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ గార్డెన్స్ లో అకౌంటెంట్ గా ఉద్యోగ విరమణ పొందిన శ్రీనివాస్ రెడ్డి సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దశాబ్దాలపాటు నిజాయితీతో విధులు నిర్వహించి అకౌంటెంట్ గా ఉద్యోగ విరమణ పొందిన శ్రీనివాస్ రెడ్డికి సహోద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అశ్వాత్తమ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగం నుంచి పదవీ విరమణ సహజమైన ప్రక్రియ అయినప్పటికీ, సమాజానికి చేసిన సేవలే శాశ్వత గుర్తింపును తీసుకొస్తాయని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణలో శ్రీనివాస్ రెడ్డి చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు సామాజిక సేవ, కార్మిక సంక్షేమం, తెలంగాణ ఉద్యమంలో ఆయన చురుకైన పాత్ర అందరికీ ఆదర్శమని అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. సహోద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులు ఆయన సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, టిఎంయూ రాష్ట్ర నాయకులు థామస్ రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ ఇంచార్జీ తిరుపతి రెడ్డి,ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు కృష్ణారెడ్డి, మేడి రాధా కిషన్ రావ్, శాఖయ్య, దశరథ్ రెడ్డి, అశ్వక్ హైమద్ లతో పాటు ఆయా పార్టీల ప్రజా ప్రతినిధులు,ఉద్యోగ సంఘాల నాయకులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు, కుటింబికులు, బంధువులు పాల్గొని సన్మానించారు.

## నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ, ప్రజాస్ఫూర్తి : వలిగొండ పట్టణంలోని శివసాయి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన కాసుల సుజాత వెంకటేశం గౌడ్ దంపతుల కుమార్తె నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే, ఆమెకు ఉజ్వల భవిష్యత్తు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యంతో చెలగాటం బూజుపట్టిన బియ్యాన్ని పంపిణీ

## మహమ్మదాపురం రేషన్ బియ్యంపై గ్రామస్థుల ఆందోళన



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : తిరుమలాయపాలెం మండలం మహమ్మదాపురం గ్రామపంచాయతీలో ప్రజలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం నాణ్యతపై గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్థుల కథనం ప్రకారం... ప్రస్తుతం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యంలో తుట్టుబట్టిన, నాణ్యతలేని బియ్యం ఉందని వారు ఆరోపిస్తున్నారు. దీనిపై రేషన్ డీలర్‌ను ప్రశ్నించగా, "పైనుంచి ఎలా వస్తే అలాగే పంపిణీ చేస్తున్నాం, మా చేతిలో ఏమీ లేదు" అని సమాధానం ఇచ్చినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని, మంచి నాణ్యతతో పంపిణీ జరుగుతోందని చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని మహమ్మదాపురం గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. నాణ్యతలేని బియ్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే మహమ్మదాపురం గ్రామంలోని రేషన్ బియ్యాన్ని తనిఖీ చేసి, నాణ్యమైన బియ్యం ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు,

## తెలంగాణలో ఉన్నది హైబ్రిడ్ కాంగ్రెస్



హైదరాబాద్: తెలంగాణకు అన్యాయం చేయడంలో భాజపా, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే అని, తెలంగాణలో ఉన్నది హైబ్రిడ్ కాంగ్రెస్ అని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ''కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కేసీఆర్.. సాగునీటికి ఇబ్బందులు లేని పరిస్థితి కల్పించారు. దేశంలోనే అత్యధిక ధాన్యం పండించిన రాష్ట్రంగా తెలంగాణ నిలవడంలో కేసీఆర్ పాత్ర కీలకం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతాంగం పరిస్థితి ఆగమైంది. మేడిగడ్డను పునరుద్ధరించాలని రిటైర్డ్ ఇంజినీర్లు సూచిస్తే.. వారిని జైల్లో పెడతా అని సీఎం రేవంత్‌రెడ్డి బెదిరిస్తున్నారు. సీఎం వ్యాఖ్యలపై ఎలాంటి కేసులు పెట్టాలో డీజీపీ ఆలోచించుకోవాలి. నీళ్లు నిల్వ చేస్తే భద్రాచలం కొట్టుకుపోతుందని అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. దీనిపై చర్చకు మంత్రి ఉత్తమ్ సిద్ధమా? రేవంత్‌రెడ్డి పాలనలో 50 శాతం నేరాలు పెరిగాయి. కాంగ్రెస్ వైఫల్యాలపై అసెంబ్లీలో చర్చించే ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదు'' అని జగదీశ్‌రెడ్డి విమర్శించారు.

## తెలంగాణ విశ్వకర్మ మనుమయ సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక




నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ విశ్వకర్మ మన్నమయ సంఘం జిల్లా నూతన కమిటీని ఆదివారం, విశ్వకర్మ భవన్లో జరిగిన ఆ సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు,చోల్లేటి రమేష్,ప్రధాన కార్యదర్శి గుంటోజు వెంకటాచారి, ఉపాధ్యక్షులు శిరసనగండ్ల ఈశ్వరాచారి, కోశాధికారి సంకోజు జేజయ్య , ప్రచార కార్యదర్శి పోలోజు శివకుమార్, కార్యదర్శి తుంగతుర్తి శంకర్, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ, జిల్లాలోని విశ్వకర్మల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని, సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గానికి రాష్ట్ర అధ్యక్షులు , జిల్లా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు విశ్వనాథం చారి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ విశ్వకర్మ మనమే సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణమాచారి, జిల్లా అధ్యక్షుడు చక్ర రామరాజు, గౌరవాధ్యక్షులు కుందారపు గణేష్ చారీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికొండ శ్రీరాములు,కోశాధికారి గ్రంధాల శ్రీనివాసచారి, కార్యదర్శి సత్యనారాయణ, ఉప్పల లక్ష్మీనారాయణ, ఉడుముల బ్రహ్మాచారి, రామారావు,పోలోజు రమేష్,, చారి గుంటూర్ బ్రహ్మాచారి, శంకరాచారి, కపులవై జంగాగాచారి,చల్లోజు నరసింహ చారి, ఇడుకోజు వెంకటాచారి, పెరికేటి మురళి, శిరసనగండ్ల ఈశ్వర చారి, సంకోజు జేజయ్య, కూరెళ్ల రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధిలో కళారాణి సేవలు అభినందనీయం

* **ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: విద్యాభివృద్ధిలో రిటైర్డ్ గెజిటెడ్ హెచ్ఎం గోపరాజు కళారాణి అందించిన సేవలు అభినందనీయమని ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రవి మహల్ లో జూన్ 30న ఉద్యోగ విరమణ పొందిన చివ్వెంల జడ్పీహెచ్ఎస్ గెజిటెడ్ హెచ్ఎం గోపరాజు కళారాణి ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభతో పాటు వారి మనవరాలు శ్లోక సహస్ర మొదటి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గోపరాజు కళారాణి కేశవరావు దంపతులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు.సుదీర్ఘ కాలం పాటు కళారాణి అందించిన సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంఈవోలు శ్రీనివాస్ గౌడ్, చత్రు నాయక్, లింగయ్య, బాలు నాయక్ శాంతయ్య, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, శ్రీహర్ష, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సనత్‌నగర్ ఈఎస్ఐసీ ఆసుపత్రి అవుట్‌పేషెంట్ విభాగం సిద్ధం

* **రేపు ప్రారంభించనున్న కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ**




హైదరాబాద్ : కార్మిక రాజ్య బీమా సంస్థ (ఈఎస్ఐసీ) సనత్‌నగర్ ఆసుపత్రిలో పూర్తిస్థాయి సేవలను అందుబాటులోకి తీసుకువస్తూ నిర్మించిన కొత్త అవుట్ పేషెంట్ విభాగం (ఓపీడీ) బ్లాకు సిద్ధమైంది. దీనిని ఈ నెల 14న కేంద్ర కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ, సహాయ మంత్రి శోభా కరంద్లాజే ప్రారంభించనున్నారు. దీంతోపాటు దేశవ్యాప్తంగా మరో ఆరు ఈఎస్ఐ ప్రాజెక్టుల్ని హైదరాబాద్ నుంచే వర్చువల్‌గా ప్రారంభిస్తారు. దాదాపు రూ.668 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టులతో దేశవ్యాప్తంగా దాదాపు 53 లక్షల మంది లబ్ధిదారులకు వైద్య సేవలు అందనున్నాయి.

* **సనత్‌నగర్‌లో కొత్తగా 225 పడకలు**

సనత్‌నగర్ ఆసుపత్రిని దాదాపు 33 ఎకరాల విస్తీర్ణంలో ఈఎస్ఐసీ నిర్మించింది. ప్రస్తుతం 1,044 పడకలు అందుబాటులో ఉన్నాయి. రోజుకు 23 వేల మంది కార్మికులు వైద్యసేవల కోసం వస్తుంటారు. ఇక్కడ వైద్య కళాశాలతో పాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉంది. కొత్తగా ఓపీడీ బ్లాకును 43,611 చ.మీ. విస్తీర్ణంలో నిర్మించారు. ఇందులో కొత్తగా 180 సాధారణ, 25 ఐసీయూ, 20 ఎన్ఐసీయూ కలిపి మొత్తం 225 పడకలు అందుబాటులోకి రానున్నాయి. ఓపీడీ బ్లాకులో జనరల్ మెడిసిన్, ఈఎన్‌టీ, డెంటల్, గైనకాలజీ, కంటి చికిత్స, ఆర్థోపెడిక్స్, సైకియాట్రీ, చర్మవ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులు, పీడియాట్రిక్స్, జనరల్ సర్జరీ, ఆయుష్ విభాగాలున్నాయి. వీటితోపాటు ఫిజియోథెరపీ, రేడియాలజీ, యోగా విభాగ సేవలు లభిస్తాయి.

## భారాస, కాంగ్రెస్‌ల తీరుతో రైతులు బలవుతున్నారు



హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టుపై భారాస, కాంగ్రెస్ నాటకాలు ఆడుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదివారం ఓ ప్రకటనలో ఆరోపించారు. ''భారాస కాళేశ్వరాన్ని సరిగా నిర్మించకుండా రూ.లక్ష కోట్ల ప్రజాధనాన్ని వృథా చేసింది. ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా చర్యలు తీసుకోకుండా కాంగ్రెస్ సర్కారు ఈ ప్రాజెక్టును కోమాలోకి నెట్టింది. ఈ రెండు పార్టీల తీరుతో తెలంగాణ రైతులు బలవుతున్నారు. డ్యామ్ సేఫ్టీ యాక్ట్ 2021 ప్రకారం.. బ్యారేజీల యజమాని తెలంగాణ ప్రభుత్వమే. ఎన్డీఎస్ఏ, సీడబ్ల్యూసీ కమిటీలు సలహాలు మాత్రమే ఇస్తాయనే విషయాన్ని గుర్తుంచుకోండి. బ్యారేజీ మరమ్మతు పనులు చేయాల్సింది కాంగ్రెస్ సర్కారే. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ ఇప్పటికే మూడు సార్లు నివేదిక ఇచ్చినా ఎందుకు చర్యలు తీసుకోలేదు? పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని పదేపదే చెప్పినా ఎందుకు పెడచెవిన పెడుతున్నారు? కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని, బాధ్యులను జైల్లో వేస్తామని గతంలో ప్రకటించింది కాంగ్రెస్సే. అధికారంలోకి వచ్చాక రూ.లక్ష కోట్ల అవినీతిపై విచారణ జరపకుండా.. రూ.9 వేల కోట్ల అవినీతిపై విచారణకే పరిమితమైంది'' అని బండి సంజయ్ విమర్శించారు.

## కాంగ్రెస్ నేతలపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు



హైదరాబాద్: కాంగ్రెస్ నేతలను ఉద్దేశిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. ''60 ఏళ్లు తెలంగాణ నెత్తురు తాగినా ఆ పార్టీ రక్తదాహం తీరలేదా? ఉద్యమంలో ప్రాణాలు బలితీసుకున్న చరిత్ర కాంగ్రెస్‌దే. కాంగ్రెస్ రక్కసి కోరలకు తెలంగాణ బిడ్డల నెత్తుటి మరకలు అంటాయి. తెలంగాణ రాష్ట్ర సాధనకు పేగులు తెగేలా కొట్లాడిన వాళ్లం.. ఇప్పుడు రైతుల కోసం ఎంత రక్తమైనా ధారపోసేందుకు సిద్ధం. మా రక్తం ఎంత కావాలంటే అంత పంపిస్తాం.. మీ రక్తదాహం తీర్చుకోండి. కానీ.. రైతులకు మాత్రం నీళ్లివ్వండి.'' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## రేషన్, ఓటర్ ఐడీ పొందిన ఇద్దరు పాకిస్థానీయుల అరెస్ట్



తమ జాతీయతను దాచిపెట్టి అక్రమంగా రేషన్‌కార్డ్, ఓటర్ ఐడీని పొందిన ఇద్దరు వ్యక్తులను కర్ణాటక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్థానిక తహసీల్దార్ ఫిర్యాదు మేరకు తల్లీ, కుమారుడిని అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాగేపల్లికి చెందిన మహ్మమద్ ఆయుబ్ ఖాన్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో పనిచేస్తున్న సమయంలో పాకిస్థాన్‌కు చెందిన యువతి ఫరా నాజ్‌ను వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు నలుగురు పిల్లలు ఉండగా వారిలో మహ్మద్ ఫర్దీన్ పాకిస్థాన్‌లో జన్మించాడు. ప్రస్తుతం ఈ కుటుంబం మొత్తం బాగేపల్లిలో నివాసం ఉంటోంది. ఖాన్ భార్యతో పాటు కుమారుడు ఫర్దీన్ కూడా రేషన్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు పొందారు. సర్ ప్రక్రియలో భాగంగా ఈ విషయం బయటకొచ్చింది. స్థానిక తహసీల్దార్ ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రికార్డులను పరిశీలించగా జాతీయత వివరాలు దాచిపెట్టినట్లు తేలింది. దీంతో వారి కార్డులను రికార్డుల నుంచి తొలగించామని స్థానిక ఎస్పీ తెలిపారు. తల్లీ కుమారులను అరెస్ట్ చేశామని, ఈ ఘటనపై విచారణ కొనసాగుతోందని అన్నారు.

## అనంతగిరి అడవుల్లో ట్రెక్కింగ్‌కు వెళ్లి మహిళ మృతి



వికారాబాద్: ట్రెక్కింగ్‌కు వెళ్లి మహిళ మృతిచెందిన ఘటన వికారాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. అనంతగిరి అటవీ ప్రాంతంలో బంధువులతో కలిసి వెళ్లిన ప్రియ (47) ట్రెక్కింగ్ చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. ఆమెను ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధరించారు. గుండెపోటుతో ప్రియ మృతిచెందినట్లు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఆమె.. టీచర్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం.

## క్షుద్రపూజల కోసం తలజుట్టును తీసుకున్నారు.. మాజీ ఎంపీపై కోడలు ఆరోపణలు..



ఉద్ధవ్ ఠాక్రే పార్టీ శివసేన కి చెందిన మాజీ ఎంపీ వినాయక్ రౌత్‌పై ఆయన కోడలు చేసిన ఆరోపణలు సంచలనంగా మారాయి. తన అత్తామామలు, భర్త క్షుద్రపూజలు చేసేవారి వద్దకు తీసుకెళ్లారని, తన జుట్టును తీసుకున్నారని ఆరోపించారు. ఈ మేరకు మామ వినాయక్ రౌత్, భర్త జితేశ్ రౌత్, క్షుద్రపూజలు చేసిన ఫిరోజ్ బాబా, కాజీ బాబాపై గిరిజా ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అత్తింటివారు శారీరకంగా, మానసికంగా వేధించారని గిరిజా ఆరోపించారు. తనను పలుమార్లు క్షుద్రపూజలు చేసే వారి వద్దకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. తన వెంట్రుకలు తీసుకుని వాటితో క్షుద్రపూజలు చేశారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. తన వైవాహిక సమస్యలకు అతీంద్రియ శక్తులే కారణమని అత్తామామలు నిందించారని తెలిపారు. దీనిపై వినాయక్ రౌత్ స్పందించారు. తన కుమారుడు, కోడలు మధ్య భరణానికి సంబంధించి వివాదం నడుస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే తనపై ఫిర్యాదు చేసిందని చెప్పారు. భరణం వివాదం మొదలైనప్పుడే గిరిజా పోలీసులను ఆశ్రయించిందని పేర్కొన్నారు. మూడేళ్ల నుంచి తమ కుమారుడికి కోడలు దూరంగా ఉంటున్నట్లు రౌత్ పేర్కొన్నారు.




# ధరల పెంపు భయాలు.. ఐఫోన్ 17 ఔటాఫ్ స్టాక్!



ఏటా కొత్త మోడల్ లాంచ్ అయినప్పుడు ఐఫోన్ పాత మోడళ్ల ధరలు తగ్గడం, వాటికి డిమాండ్ పెరగడం సర్వసాధారణం. లాంచ్ సమయంలో కొనుగోలు చేయలేని వారు కొత్త మోడల్ లాంచ్ అయినప్పుడు కొనుగోలు చేస్తుంటారు. కానీ, కొత్త మోడల్ లాంచ్‌కు ముందే ఐఫోన్ 17కు ఒక్కసారిగా డిమాండ్ ఏర్పడింది. కొత్త మోడల్ రాకకు ఇంకా కొన్ని వారాల సమయం ఉన్నా.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌పై ఐఫోన్ 17 మోడళ్లు దొరకడం గగనంగా మారింది. ధరల పెంపు భయాలే దీనికి కారణమని టెక్ వర్గాలు పేర్కొంటున్నాయి. మెమొరీ చిప్‌ల ధరల పెరుగుదల వల్ల యాపిల్ ఉత్పత్తుల ధరలూ పెంపు తప్పదని ఆ కంపెనీ సీఈఓ టిమ్‌కుక్ ఇటీవల పేర్కొన్నారు. ఆ ప్రకటన తర్వాత ఐప్యాడ్స్, మ్యాక్స్, మ్యాక్‌బుక్స్ ధరలను యాపిల్ అమాంతం పెంచేసింది. ఐఫోన్‌ల ధరలు మాత్రం పెంచలేదు. దీంతో రానున్న రోజుల్లో ఎక్కడ వీటి ధరలు పెరుగుతాయోనన్న భయంతో చాలా మంది ఐఫోన్ 17 మోడళ్ల కోసం ఎగబడుతున్నారు. దీంతో అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఇకామర్స్ వేదికలతో పాటు ఆఫ్‌లైన్ స్టోర్లలోనూ ఔటాఫ్ స్టాక్ దర్శనమిస్తోంది. ఇప్పటికే ఒప్పో, వివో, రియల్‌మీ, నథింగ్ వంటి కంపెనీలు స్మార్ట్‌ఫోన్ ధరలను పెంచేశాయి. ఇటీవలే లాంచ్ అయిన శాంసంగ్ ఎం47 ధరను ఏకంగా 8 రోజుల వ్యవధిలో రూ.8 వేలు పెంచేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో యాపిల్ ధరలు కూడా పెరుగుతాయన్న ఆందోళనలతో ఐఫోన్ 17 మోడల్ కొనుగోలుకు త్వరపడుతున్నారు. మరీ ముఖ్యంగా కొన్ని కలర్ వేరియంట్లు, స్టోరేజీ వేరియంట్‌లు దొరకడం లేదంటూ కొందరు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు.

## ఎయిర్‌టెల్ మనీ, క్లౌడ్, డేటా సెంటర్లపై ఫోకస్

: **సునీల్ మిత్తల్**



రానున్న రోజుల్లో ఫైనాన్షియల్ సర్వీసెస్, డేటా సెంటర్స్, క్లౌడ్ సేవల విస్తరణపై ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు భారతీ ఎయిర్‌టెల్ కంపెనీ ఛైర్మన్ సునీల్ మిత్తల్ తెలిపారు. గత పదేళ్లలో ఎయిర్‌టెల్‌ను బలోపేతం చేసేందుకు మౌలిక సదుపాయాలపై రూ.3.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టినట్లు ఆయన వెల్లడించారు. తదుపరి దశ వృద్ధిలో భాగంగా తమ ఫైనాన్షియల్ విభాగమైన ఎయిర్‌టెల్ మనీలో రూ.20 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనున్నామన్నారు. అలాగే, 1 గిగావాట్ సామర్థ్యాన్ని అందుకొనే దిశగా డేటా సెంటర్ల వ్యాపారమైన నెక్స్‌ట్రా ఇటీవల రూ.9500 కోట్లు సమీకరించిందని కంపెనీ వార్షిక నివేదికలో మిత్తల్ పంచుకున్నారు. ఎయిర్‌టెల్ క్లౌడ్ ఇప్పటికే ప్రోత్సాహకర ఫలితాలను ఇస్తోందని, ఈ సేవలను తక్కువ ధరకే అందిస్తున్నామన్నారు. ఎయిర్‌టెల్ 5జీ కస్టమర్ల బేస్ 18 కోట్లకు చేరిందన్నారు.

## ఐపీఓ వాచ్: ఈ వారం 2 ఐపీఓలు.. ఎస్‌బీఐ ఫండ్స్‌పైనే చూపంతా

దేశీయ ప్రైమరీ మార్కెట్ మళ్లీ జోరందుకుంటోంది. ఈ వారమూ మెయిన్‌బోర్డు కేటగిరీలో రెండు కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు సిద్ధమవుతన్నాయి. ఇందులో ఎస్‌బీఐ అనుబంధ ఎస్‌బీఐ ఫండ్స్ అతిపెద్ద ఐపీఓపై ఆసక్తి నెలకొంది. దీంతో పాటు గత వారం సబ్‌స్క్రిప్షన్ పూర్తి చేసుకున్న రెండు కంపెనీలూ ఈ వారం స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ కానున్నాయి.

**సబ్‌స్క్రిప్షన్‌లు**

ఎస్‌బీఐ ఫండ్స్ మేనేజ్‌మెంట్ ఐపీఓ జులై 14న సబ్‌స్క్రిప్షన్‌కు రానుంది. 16న ముగియనుంది. జులై 21న స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్ట్ కానుంది. మార్కెట్ నుంచి సుమారు రూ.9,812 కోట్లు సమీకరించనుంది. ధరల శ్రేణిని రూ.545-574గా కంపెనీ నిర్ణయించింది. పూర్తి ఆఫర్ ఫర్ సేల్ రూపంలో జరగనుంది. ఎస్‌బీఐ, అముండీ ఇండియా హోల్డింగ్ ఐపీఓలో భాగంగా తమ వాటాలు విక్రయిస్తున్నాయి. గుజరాత్‌కు చెందిన టెక్స్‌టైల్ కంపెనీ అల్పైన్ టెక్స్‌వరల్డ్.. మార్కెట్ నుంచి రూ.126 కోట్లు సమీకరించనుంది. ధరల శ్రేణిని రూ.100-105గా కంపెనీ నిర్ణయించింది. పబ్లిక్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను కొత్త తయారీ కేంద్రం ఏర్పాటుకు కంపెనీ వినియోగించనుంది. మిల్లివర్క్స్ టెక్నాలజీస్ అనే మరో సంస్థ ఎస్ఎంఈ కేటగిరీలో రూ.160.3 కట్లు సమీకరించనుంది. ధరల శ్రేణిని రూ.315-331గా కంపెనీ నిర్ణయించింది.

**లిస్టింగ్‌లు ఇవే..**

టెక్నికల్ టెక్స్‌టైల్స్ తయారుచేసే కుసుమఘర్ సంస్థ షేర్లు జులై 15న స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ కానున్నాయి. జులై 8 నుంచి 10 మధ్య సబ్‌స్క్రిప్షన్ వచ్చిన ఈ కంపెనీ 128.85 రెట్లు బిడ్లు అందుకుంది. దీంతో




లిస్టింగ్‌పై ఆసక్తి నెలకొంది. ఐపీఓలో ధరల శ్రేణిని రూ.398-419గా నిర్ణయించింది. లేజర్ పవర్ అండ్ ఇన్‌ఫ్రా షేర్లు జులై 16న స్టాక్ మార్కెట్ లిస్ట్‌కానున్నాయి. జులై 13 వరకు సబ్‌స్క్రిప్షన్ పూర్తి కానుంది. ఐపీఓలో ధరల శ్రేణిని రూ.203-214గా కంపెనీ నిర్ణయించింది. ఈ రెండూ కాకుండా డెవ్సన్ కాటలిస్, హ్యాపీ స్టీల్ ఎస్ఎంఈ సెగ్మెంట్‌లో లిస్టింగ్‌కు రానున్నాయి.

## ఫార్చ్యూన్ ఇండియా అత్యంత శక్తిమంత మహిళ నీతా అంబానీ



ఫార్చ్యూన్ ఇండియా అత్యంత శక్తిమంత మహిళల జాబితా 2026లో రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీ అగ్రస్థానంలో నిలిచారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న 100మంది మహిళలతో ఈ జాబితాను ఫార్చ్యూన్ ఇండియా రూపొందించింది. వ్యాపారం, ఆర్థిక, టెక్నాలజీ, ఆరోగ్య సంరక్షణ రంగాలతో పాటు ప్రజావిధానాల్లో ప్రాధాన్యం వహిస్తున్న వారు, పారిశ్రామికవేత్తలు ఈ జాబితాలో చోటుచేసుకున్నారు. ఈ జాబితాలో రెండో స్థానంలో రోష్నినాడార్, 3వ స్థానంలో అపోలోహాస్పిటల్ నిర్వాహకులు (శోభన, సంగీతా, ప్రీతి, సునీత), 4వ స్థానంలో ఓపీ జిందాల్ గ్రూప్ గౌరవ ఛైర్‌పర్సన్ సావిత్రి జిందాల్, 5వ స్థానంలో అదానీ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ ప్రీతి జి అదానీ, 6వ స్థానంలో బయోకాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా, 7వ స్థానంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఈశా అంబానీ, 8వ స్థానంలో హిందుస్థాన్ యునిలీవర్ ఎండీ ప్రియా నాయర్, 9వ స్థానంలో నెట్‌ఫ్లిక్స్ ఎగ్జిక్యూటివ్ బేలా బజారియా, 10వ స్థానంలో ఫ్యాషన్ ఉత్పత్తుల సంస్థ ఛానల్ సీఈఓ లీనా నాయర్ ఉన్నారు.

## జూన్‌లోనూ రష్యా నుంచి భారీగా చమురు దిగుమతులు

రష్యా నుంచి ముడి చమురు దిగుమతులు రికార్డు స్థాయికి చేరాయి. జూన్‌లో రష్యా నుంచి అత్యధిక చమురు కొనుగోలు చేసిన రెండో దేశంగా భారత్ నిలిచింది. మొత్తం 5.5 బిలియన్ యూరోల విలువైన రష్యా ఇంధనం, బొగ్గు భారత్ కొనుగోలు చేసినట్లు ఐరోపాకు చెందిన సెంటర్ ఫర్ రీసెర్చ్ ఎనర్జీ అండ్ క్లీన్ తన నివేదికలో వెల్లడించింది. మే నెలతో పోలిస్తే ఇది 34 శాతం అధికం. రష్యా నుంచి దిగుమతుల్లో 83 శాతం చమురు ఉండటం గమనార్హం. మరోవైపు, ప్రపంచ వ్యాప్తంగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, తుర్కియే, బ్రూనై, జార్జియాలు జూన్‌లో దాదాపు 814 మిలియన్ యూరోల విలువైన చమురును ఎగుమతి చేశాయి. అమెరికా, యూరోపియన్ యూనియన్ వంటి దేశాలు ప్రధాన దిగుమతిదారులుగా ఉన్నాయి. రష్యా చమురు నుంచి తయారు చేసిన జెట్, డీజిల్ ఫ్యూయెల్ దిగుమతులకు బ్రిటన్ మినహాయింపు ఇవ్వడంతో జామ్‌నగర్ రిఫైనరీ నుంచి మొదటిసారి జెట్ ఫ్యూయెల్ కార్గో ఆ దేశానికి చేరింది.




## ఇంగ్లాండ్‌లో పరాభవం.. గంభీర్ సపోర్ట్ స్టాఫ్‌పై వేటు తప్పదా?



ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌ను టీమ్‌ఇండియా వైట్‌వాష్‌కు గురైంది. అంతకుముందు ఐర్లాండ్‌తోనూ రెండు టీ20 సిరీస్‌నూ చేజార్చుకుంది. ఇంగ్లాండ్‌తో ఐదో టీ20 అనంతరం సమీక్ష చేపడతామని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించిన సంగతి తెలిసిందే. కోచింగ్ సిబ్బందితోపాటు ఆటగాళ్ల ప్రదర్శనపైనా సమీక్షించి నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. తాజాగా టీమ్‌ఇండియా కోచింగ్ బృందానికి సంబంధించి కీలక విషయం నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఇప్పటికిప్పుడు ప్రధాన కోచ్ గంభీర్ పదవికి వచ్చిన ఇబ్బందేమీ లేకపోయినా.. మిగతావారిపై ప్రభావం పడే అవకాశం ఉన్నట్లు సమాచారం. సహాయక కోచ్ రైన్ టెన్ డస్కటే, బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ పదవీకాలం ముగియనుంది. అయితే, వారిద్దరికి పొడిగింపు ఉండే అవకాశం లేదని తెలుస్తోంది.ఇక ఫీల్డింగ్ కోచ్ దిలీప్ కూడా తన జాబ్‌ను కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ సిరీస్‌లో భారత ప్లేయర్ల ఫీల్డింగ్ స్థాయికి తగ్గట్టుగా లేదు. ఒకవేళ ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్ గెలిచి ఉన్నా.. కనీసం సమం చేసినా వీరందరికి కచ్చితంగా వచ్చే ఏడాది ప్రపంచ కప్ వరకూ పదవీకాలం పొడిగింపు లభించి ఉండేది. కానీ, ఫలితం అనుకూలంగా రాకపోవడంతో బీసీసీఐ కఠిన చర్యలు తీసుకొనేందుకు అవకాశం ఉందనేది విశ్లేషకుల అంచనా.

## అదనపు సమయంలో కొట్టేశాయ్.. సెమీస్‌లో అర్జెంటీనాఇంగ్లాండ్

లియోనెల్ మెస్సి సారథ్యంలోని అర్జెంటీనా ఫిఫా ప్రపంచ కప్ (FIFA World Cup 2026) సెమీస్‌కు దూసుకెళ్లింది. క్వార్టర్ ఫైనల్స్‌లో స్విట్జర్లాండ్‌ను అర్జెంటీనా చిత్తు చేసింది. మరోవైపు ఇర్లింగ్ హాలాండ్ ప్రాతినిధ్యంవహిస్తోన్న నార్వేను ఇంగ్లాండ్ మట్టికరిపించింది. దీంతో సెమీస్‌లో ఇంగ్లాండ్‌తో బుధవారం అర్ధరాత్రి అర్జెంటీనా తలపడనుంది. పోటాపోటీగా.. ఆట మొదలైన 10 నిమిషాలకే అర్జెంటీనా గోల్ కొట్టింది. అలెక్సిస్ అలిస్టర్ గోల్ సాధించాడు. దాదాపు ముప్పావు సమయం వరకూ అర్జెంటీనాదే ఆధిపత్యం. కానీ, 67వ నిమిషంలో స్విస్ ప్లేయర్ డాన్ ఎండోయె గోల్ కొట్టి స్కోర్లను సమం చేశాడు. అయితే, 72వ నిమిషంలో స్విట్జర్లాండ్ ఆటగాడు బ్రీల్ ఎంబోలో రెడ్ కార్డ్‌ను ఎదుర్కొని బయటకు వెళ్లిపోయాడు. అక్కడ్నుంచి 10 మందితోనే స్విస్ పోరాడింది. ఆట అదనపు సమయంలోనూ అర్జెంటీనాకు గట్టిపోటీనిచ్చింది. మ్యాచ్ ఫలితం షూటౌట్‌కు వెళ్తుందేమోనని అంతా భావించారు. కానీ, జులియన్ అల్వరెజ్ (112వ నిమిషం), లౌటరో మార్టినెజ్ (120+1వ నిమిషం) గోల్స్‌తో అర్జెంటీనా 3-1తో స్విస్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ మెస్సి గోల్ కొట్టకపోవడం గమనార్హం.

## లార్డ్స్ టెస్టు.. యస్తికా భాటియా సెంచరీ

లండన్: ఇంగ్లాండ్, భారత్ (ENGw vs INDw) మహిళల జట్ల మధ్య ఏకైక టెస్టు జరుగుతోంది. రెండో ఇన్నింగ్స్‌లో భారత బ్యాటర్ యస్తికా భాటియా సెంచరీతో అదరగొట్టింది. 145 బంతుల్లో మూడంకెల స్కోరు అందుకుంది. టెస్టుల్లో ఆమెకిది తొలి శతకం. లార్డ్స్‌లో సెంచరీ చేసిన తొలి మహిళా క్రికెటర్‌గా యాస్తికా ఘనత సాధించింది. 69 ఓవర్లకు భారత్ స్కోర్ 264/5. ప్రస్తుతం టీమ్‌ఇండియా 379 పరుగుల ఆధిక్యంలో ఉంది. యస్తికా (105), రిచా ఘోష్ (0) క్రీజులో ఉన్నారు. స్మృతి మంధాన 70, షెఫాలీ వర్మ 33, దీప్తి శర్మ 10 పరుగులు చేశారు. ఇంగ్లాండ్ బౌలర్లలో సోఫీ ఎకిల్‌స్టోన్ 3, లారెన్ బెల్ రెండు వికెట్లు తీశారు.



తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 170, భారత్ 285 పరుగులకు ఆలౌటయ్యాయి.

## టీమ్‌ఇండియాలో మార్పులు.. ఆ ఇద్దరి స్థానంలో.. ఈ ఇద్దరు





ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్.. జింబాబ్వేతో టీ20 సిరీస్‌ను ఆడే టీమ్‌ఇండియా స్క్వాడ్‌లో బీసీసీఐ రెండు మార్పులు చేసింది. గాయం కారణంగా ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్ మధ్యలోనే హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి వైదొలిగిన సంగతి తెలిసిందే. ఆ ఇద్దరి స్థానంలో రిప్లేస్‌మెంట్ ప్లేయర్లను బీసీసీఐ వెల్లడించింది. ప్రిన్స్ యాదవ్, రవి బిష్ణోయ్‌కు అవకాశం కల్పించింది. ప్రస్తుతం ఈ ఇద్దరు ఇంగ్లాండ్‌లోనే టీ20 జట్టుతో ఉన్నారు. ఇంగ్లాండ్‌తో వన్డేలకు ప్రిన్స్ యాదవ్.. జింబాబ్వేతో టీ20 సిరీస్‌కు స్క్వాడ్‌లోకి రవి బిష్ణోయ్ వచ్చారు. ''ఇంగ్లాండ్‌తో వన్డే, జింబాబ్వేతో టీ20 సిరీస్‌ల కోసం హర్షిత్ రాణా, వరుణ్ స్థానంలో ప్రిన్స్ యాదవ్, రవి బిష్ణోయ్‌కు అవకాశం వచ్చింది. ఇంగ్లాండ్‌తో మూడో టీ20 సందర్భంగా కుడి తొడ కండరం సమస్య ఉన్నట్లు హర్షిత్ మేనేజ్‌మెంట్ దృష్టికి తీసుకొచ్చాడు. స్కానింగ్‌లో గ్రేడ్ 1 గాయం ఉన్నట్లు తేలింది. దీంతో వన్డే సిరీస్‌కు అతడు దూరమయ్యాడు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో రిపోర్ట్ చేస్తాడు. వరుణ్ చక్రవర్తి కూడా ఎడమ తొడ కండరంలో ఇబ్బంది పడ్డాడు. గ్రేడ్ 2 గాయమైనట్లు స్కానింగ్‌లో వచ్చింది. దీంతో అతడు జింబాబ్వేతో టీ20 సిరీస్‌లో ఆడటం లేదు'' అని బీసీసీఐ వెల్లడించింది. మంగళవారం నుంచి ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ మొదలుకానుంది.

**సిరీస్‌లు ఇలా..**

* జులై 14: ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లాండ్‌తో తొలి వన్డే
* జులై 16: సోఫియా గార్డెన్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో రెండో వన్డే
* జులై 19: లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో మూడో వన్డే
* జులై 23: హరారె వేదికగా జింబాబ్వేతో తొలి టీ20
* జులై 25: హరారె వేదికగా జింబాబ్వేతో రెండో టీ20
* జులై 26: హరారె వేదికగా జింబాబ్వేతో మూడో టీ20

**టీమ్‌ఇండియా స్క్వాడ్‌లు**

**ఇంగ్లాండ్‌తో వన్డేలు:** శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, శివమ్ దూబే, కుల్‌దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, గుర్నూర్ బ్రార్, ప్రిన్స్ యాదవ్

**జింబాబ్వేతో టీ20లు:** శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శివమ్ దూబే, సూర్యాంశ్ షెడ్గే, రింకు సింగ్, హర్ష్ దూబే, ప్రిన్స్ యాదవ్, యశ్ ఠాకూర్, అశోక్ శర్మ, మయాంక్ యాదవ్, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (వికెట్ కీపర్), రవి బిష్ణోయ్

## టీజీ20 లీగ్ విజేతగా హైదరాబాద్ ఈ ఛాంపియన్స్



హైదరాబాద్: టీజీ20 లీగ్ తొలి సీజన్ విజేతగా హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ నిలిచింది. ఖమ్మం ఏసెస్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో హైదరాబాద్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. 158 పరుగుల లక్ష్యాన్ని ఈ ఛాంపియన్స్ 17.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ అభిరథ్‌రెడ్డి (48; 30 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) మరోసారి రాణించాడు. వైష్ణవ్ రెడ్డి (41*; 28 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. షణ్ముఖ అశ్విన్ (36; 21 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), ప్రణవ్ వర్మ (19*; 16 బంతుల్లో 2 ఫోర్లు) పరుగులు చేశారు. ఖమ్మం బౌలర్లలో హర్షిత్ సాయి, విద్యానందరెడ్డి, వేద్‌రెడ్డి, షేక్ అజర్ తలో వికెట్ తీశారు. లక్ష్యఛేదనలో సాయివికాస్ (4) ఆరంభంలోనే వెనుదిరిగినా.. అభిరథ్, షణ్ముఖ అశ్విన్ నిలకడగా ఆడారు. ఈ జోడీ రెండో వికెట్‌కు 63 పరుగులు జోడించింది. తర్వాత వైష్ణవ్, అభిరథ్ జట్టును విజయం దిశగా నడిపించారు. అభిరథ్‌ను షేక్ అజార్ వెనక్కి పంపాడు. తర్వాత వచ్చిన యశ్వీర్ (5)ని వేద్ రెడ్డి ఔట్ చేశాడు. ప్రణవ్‌తో కలిసి వైష్ణవ్ మ్యాచ్‌ను ముగించాడు. తొలుత బ్యాటింగ్ చేసిన ఖమ్మం ఏసెస్ నిర్ణీత 20 ఓవర్లలో 157/8 పరుగులు చేసింది. మికిల్ జైస్వాల్ (65; 39 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరిశాడు. హిమతేజ (31), ప్రతీక్ రెడ్డి (15), విద్యానంద రెడ్డి (20*) పరుగులు చేశారు.



# మడమ నొప్పి వేధిస్తోందా.. ఇలా చేస్తే సరి

మడమ నొప్పితో బాధపడే వారు చిన్న చిన్న వ్యాయామాలతో వాటి నుంచి రిలీఫ్ పొందొచ్చు. కొందరిలో మడమ నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. పాదం కింద పెట్టగానే భరించలేనంత నొప్పితో పాటు అడుగు తీసి అడుగు వేయటమే కష్టంగా ఉంటుంది. రెండు మూడు గంటల పాటు ఇదే పరిస్థితి ఉండొచ్చు. కొందరికైతే రోజంతా మడమ నొప్పే ఉంటుంది. ప్లాంటార్ ఫేషియైటిస్ సమస్య ఇలాగే వేధిస్తుంది. పరుగెత్తేవారు, రోజులో ఎక్కువసేపు నిలబడే పనులు చేసేవారిలో ఇది ఎక్కువగా కనిపిస్తుంటుంది. దీనికి మూలం పాదం అడుగున ఎముకలకు అతుక్కొని ఉండే బిగుతైన పొర 'ప్లాంటార్ ఫేషియా'వాపు. ఈ పొర పాదం వెనక, ముందు వేళ్ల ఎముకలకు అతుక్కొని ఉంటుంది. కానీ పాదం మధ్యలో ఎక్కడా అతుక్కోదు. ఊబకాయం, కదలకుండా ఉండటం, అతి వాడకం, చదును పాదాలు, పల్చటి చెప్పల వాడకం వంటి రకరకాల కారణాలతో అక్కడక్కడా చిరుగుతూ, మళ్లీ అతుక్కుంటూ వస్తుంటుంది. క్రమంగా దృఢంగా ఉండాల్సిన తంత్రులు క్షీణిస్తాయి. దీంతో పాదం వెనక ఎముక దగ్గర అతుక్కునే చోట వాపు తలెత్తి, నొప్పి మొదలవుతుంటుంది. దీని బారినపడ్డవారు మందులు వాడుతున్నా కొన్ని వ్యాయామాలు చేయటం మంచిది. ఇవి పిక్క, పాదం కండరాలు సాగేలా, బలోపేతమయ్యేలా చేసి.. నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయి.

### బంతితో రుద్దటం

కుర్చీలో కూర్చొని లేదా నిల్చొని పాదం కింద చిన్న బంతిని పెట్టుకోవాలి. నెమ్మదిగా పాదాన్ని ముందుకూ వెనక్కూ 10 సార్లు కదిలించాలి. కాసేపు ఆగి మళ్లీ చేయాలి. దీంతో పాదానికి మంచి మర్దన లభిస్తుంది. బంతికి బదులు గుండ్రటి బాటిల్‌నూ వాడుకోవచ్చు. చల్లటి నీటిని నింపిన బాటిలైతే ఇంకా మంచిది. పాదం నొప్పి పుట్టనప్పుడే దీన్ని చేయాలి. బంతిని లేదా బాటిల్‌ను తగినంత ఒత్తిడితో అదమాలి. కానీ నొప్పి పుట్టేలా నొక్కకూడదు.



### మడమ దించటం

వేళ్లు, పాదం మధ్య భాగం మెట్టు మీద ఆనించి.. మడమలు గాల్లో తేలుతూ ఉండేలా నిల్చోవాలి. నెమ్మదిగా మడమలను మెట్టు అంచు కిందికి వచ్చేలా కిందికి దించాలి. ఈ సమయంలో పిక్క కండరాలు సాగుతున్న భావన కలుగుతుంది. తర్వాత నెమ్మదిగా మడమలను పైకి లేపాలి. ఇలా పది సార్లు చేసి, విశ్రాంతి తీసుకోవాలి. మరోసారి ఇలాగే చేయాలి. దీన్ని చాలా నెమ్మదిగా, కదలికలను నియంత్రణలో ఉంచుకొని చేయాలి. తూలకుండా చూసుకోవాలి. మెట్ల పక్కన రెయిలింగ్‌ను పట్టుకోవాలి.

### మడమ తిప్పటం

నేల మీద కూర్చొని, కాళ్లు స్ట్రెయిట్గా చాపాలి. ఎడమ కాలును కుడి కాలు మీద మోపాలి. కుడికాలుకు రబ్బరు బ్యాండును కట్టి, దాన్ని ఎడమ పాదం వెనక నుంచి తేవాలి. రబ్బరు బ్యాండును చేత్తో గట్టిగా పట్టుకోవాలి. కుడి పాదాన్ని నెమ్మదిగా ముందు వైపునకు చాచాలి. ఈ సమయంలో పాదం వెలుపలి వైపునకు సాగేలా చూసుకోవాలి. కాసేపు అలాగే ఉండి, యథాస్థితికి రావాలి. దీని పది సార్లు చొప్పును రెండు పర్యాయాలు చేయాలి.పాదం మరీ ఎక్కువగా నొప్పి పుట్టకుండా చూసుకోవాలి.





### కాలి వేళ్లతో తువ్వాలు చుట్టటం

కుర్చీలో తిన్నగా కూర్చోవాలి. నేల మీద తువ్వాలు పరచి, దాని మీద ఒక పాదాన్ని పెట్టాలి. కాలి వేళ్లతో తువ్వాలును పట్టుకొని, కుర్చీ వైపు మడవటానికి ప్రయత్నించాలి. దీన్ని 10 సార్ల చొప్పున రెండు పర్యాయాలు చేయాలి. పాదం మొత్తం నేలకు ఆనించి ఉంచాలి. కేవలం వేళ్లతోనే ఈ వ్యాయామం చేయాలి.



### పాదం పొర సాగదీత

కుర్చీలో కూర్చొని, ఒక కాలును మోకాలు మీదికి తీసుకురావాలి. ఒక చేత్తో మడమను, మరో చేత్తో వేళ్లను పట్టుకోవాలి. నెమ్మదిగా వేళ్లను వెనక్కి లాగాలి. ఈ సమయంలో పాదం అడుగు భాగం సాగుతున్న భావన కలుగుతుంది. వేళ్లను 20 సెకన్ల పాటు అలాగే పట్టుకొని, విశ్రాంతి తీసుకోవాలి. దీన్ని మూడు సార్లు చేయాలి. నెమ్మదిగా వేళ్లను సాగదీయాలి. ఎక్కువగా నొప్పి పుట్టకుండా చూసుకోవాలి.

### పిక్క సాగదీత

చేతులకు అందేంత దూరంలో గోడకు ఎదురుగా తిన్నగా నిల్చోవాలి. గోడ మీద చేతులను ఆనించాలి. రెండు పాదాలు నేల మీద సమతలంగా ఉండాలి. ఒక కాలును ముందుకు తెచ్చి, చేతులతో గోడను నొక్కుతూ ముందుకు వంగాలి. ఈ సమయం లో పిక్క భాగం సాగుతున్న భావన కలుగుతుంది. 20 సెకన్ల పాటు అలాగే ఉండి, యథాస్థితికి రావాలి. రెండో కాలుతోనూ ఇలాగే చేయాలి. ముందుకు వంగినప్పుడు వెనక కాలు, నడుం స్ట్రెయిట్‌గా ఉండాలి. మడమ నేల మీది నుంచి పైకి లేవకూడదు.

# రోజుకో బత్తాయి.. ఆరోగ్యానికి మేలోయి

బత్తాయిలు.. ఇవి రెగ్యులర్‌గా తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచివి. ఇందులో ఎక్కువగా విటమిన్ సి ఉంటుంది. దీని వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. శరీరంలోని ఫ్రీ రాడికల్స్ తగ్గిపోతాయి. వీటితో పాటు మరిన్ని లాభాలు కూడా ఉన్నాయి. వాటన్నింటి గురించి తెలుసుకుందాం.



### జీర్ణక్రియ..

బత్తాయిల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యల్ని దూరం చేస్తుంది. ఇందులోని ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల ఎక్కువగా మనం జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి. బత్తాయిల్లో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. దీంతో చాలా వరకూ క్యాన్సర్ కణాలకు వ్యతిరేకంగా పోరాడతాయి. దీంతో హ్యాపీగా వీటిని తీసుకోవచ్చు. అదే విధంగా, ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ అలర్జీలను కూడా తగ్గిస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల చాలా వరకూ అలర్జీలు తగ్గిపోతాయి.

### షుగర్ ఉన్నవారికి..

షుగర్ ఉన్నవారు బత్తాయి జ్యూస్ తాగడం చాలా ముఖ్యం. ఇందులో తక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. కాబట్టి, వీటిని తీసుకోవడం వల్ల చాలా వరకూ ఉపయోగం ఉంటుంది.

### బరువు..

బరువు తగ్గాలనుకునేవారు కేలరీలను తక్కువగా తీసుకోవాలి. పీచు పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. ఆ రెండు కూడా ఈ బత్తాయిల వల్ల సాధ్యం. బత్తాయిల్లో కేలరీలు తక్కువగానూ, పీచుపదార్థాలు ఎక్కువగానూ ఉంటాయి. దీని వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గి బరువు కూడా అదుపులో ఉంటుంది.

### గుండెకు ఆరోగ్యం..

బత్తాయిలు తినడం వల్ల గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దీనికోసం ఇందులోని విటమిన్ సి, ఫైబర్ హెల్ప్ చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. కాబట్టి, వీటిని రెగ్యులర్‌గా తినాలి. దంత సమస్యలు.. బత్తాయిల్లో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, వీటిని రెగ్యులర్‌గా తింటే ఆ పీచు పదార్థం కారణంగా దంత సమస్యలు దూరమవుతాయి. కాబట్టి, వీటిని రెగ్యులర్‌గా తీసుకోండి.

# ఇన్వర్టర్ వాడుతున్నారా.. జాగ్రత్తలు తప్పనిసరి

సమ్మర్ వచ్చేసింది. ఈ సీజన్‌లో విద్యుత్ వాడకం ఎక్కువగా ఉంటుంది. అలాగే కరెంట్ కోతలు కూడా ఉంటాయి. అందుకే చాలామంది ఇన్వర్టర్‌ను తెచ్చుకుంటారు. కరెంట్ లేనప్పుడు దీనిని వాడుతారు. అయితే, ఇంట్లో ఇన్వర్టర్‌ని ఉపయోగిస్తున్నప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

- ఇన్వర్టర్ వైరింగ్‌ని చెక్ చేయాలి. వైరింగ్‌లో ఏదైనా లోపం ఏర్పడితే ఇన్వర్టర్ త్వరగా పాడవుతుంది. అందుకే వైరింగ్‌ను తరచుగా చెక్ చేస్తూ ఉండాలి. వదులుగా ఉన్న కనెక్షన్లను గట్టిగా బిగించాలి. అవసరమైతే దెబ్బతిన్న వైర్లను మార్చుకోవాలి.
- ఇన్వర్టర్‌ను సర్వీసింగ్ చేయాలి .వేసవిలో దానిపై ఎక్కువ లోడ్ పడుతుంది. తరచుగా సర్వీసింగ్ చేయడం వల్ల ఎటువంటి సమస్యలు ఉండవు. సర్వీసింగ్‌లో ఇన్వర్టర్‌ను శుభ్రపరచడం, ఆయిల్ మార్చడం, ఇతర అవసరమైన పనులు చేస్తూ ఉండాలి. ఇన్వర్టర్‌ను వెంటిలేషన్ ఉన్న పొడి ప్రదేశంలో పెట్టాలి. సూర్యకాంతి పడని చోట పెట్టాలి. గాలి సులభంగా అందేవిధంగా ఉండాలి. చుట్టూ తగినంత స్థలం ఉండాలి. ఇన్వర్టర్‌ను ఎప్పుడూ ఓవర్ లోడ్ చేయవద్దు. అవసరమైన మేరకే వాడాలి. ఇన్వర్టర్‌ను స్విచాఫ్ చేస్తున్నప్పుడు దీంతో నడిచే అన్ని ఎలక్ట్రానిక్స్‌ను ఆఫ్ చేయాలి. ఇన్వర్టర్ దగ్గర మండే పదార్థాలను ఉంచొద్దు.

ఇన్వర్టర్ బ్యాటరీని చెక్ చేస్తూ ఉండాలి ఇన్వర్టర్‌లో బ్యాటరీ అత్యంత ముఖ్యమైన భాగం. వేసవిలో బ్యాటరీ త్వరగా పాడైపోయే అవకాశాలు ఉంటాయి. బ్యాటరీలో ఉండే నీటిని తరచుగా చెక్ చేస్తూ ఉండాలి. అవసరమైతే నీటిని మార్చుతూ ఉండాలి. బ్యాటరీ టెర్మినల్స్ శుభ్రం చేస్తూ ఉండాలి. బ్యాటరీ ఛార్జింగ్ సామర్థ్యాన్ని పరిశీలిస్తూ ఉండాలి.



# ఇక డైరెక్టర్‌గా అనుపమ



మలయాళ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ తనలోని కొత్త టాలెంట్‌ను బయటపెట్టబోతుంది. త్వరలోనే మెగాఫోన్ పట్టనుంది. మలయాళంలో ఓ లేడీ ఓరియెంటెడ్ థ్రిల్లర్ మూవీకి ఆమె దర్శకత్వం వహించనున్నట్లు వార్తలొస్తున్నాయి. డైరెక్టర్‌గా మారాలన్నది తన చిరకాల కోరిక అంటూ పలు ఈవెంట్లలో ఆమె చెప్పింది. డైరెక్షనల్ డెబ్యూ మూవీ కోసం ఓ థ్రిల్లర్ కథను సిద్ధం చేసినట్లు సమాచారం. ఓ వైపు యాక్టర్‌గా సినిమాలు చేస్తూనే గ్యాప్‌లో కథను రాసుకుందని అంటున్నారు. డైలాగ్ వెర్షన్‌తో సహా స్క్రిప్ట్ మొత్తం రెడీ అయినట్లు వార్తలొస్తున్నాయి. ఓ స్టార్ హీరోయిన్ లీడ్ రోల్‌లో నటించనుందని చెబుతున్నారు. త్వరలోనే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానున్నట్లు తెలిసింది. ఈ మలయాళ సినిమాను తెలుగు, తమిళంలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగులో శర్వానంద్‌తో భోగి సినిమా చేస్తోంది ఈ చిన్నది.

# ఓటీటీలోకి ఏక్ దిన్




సాయిపల్లవి బాలీవుడ్ డెబ్యూ మూవీ ఏక్ దిన్ థియేటర్లలో రిలీజైన రెండు నెలల తర్వాత ఓటీటీలోకి వస్తోంది. ఈనెల 16 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ రొమాంటిక్ లవ్‌స్టోరీ స్ట్రీమింగ్ కాబోతుంది. హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లోఈ సినిమా రిలీజ్ అవుతోంది. ఏక్ దిన్ కాన్సెప్ట్, డైరెక్టర్ టేకింగ్‌తో పాటు జునైద్ ఖాన్ యాక్టింగ్, సాయిపల్లవి డబ్బింగ్ అస్సలు బాగాలేవంటూ విమర్శలొచ్చాయి. ఔట్‌డేటెడ్ కథతో రూపొందించారని, ఈ ఏడాది బాలీవుడ్‌లో వచ్చిన చెత్త సినిమాల్లో ఒకటంటూ ట్రోల్ చేశారు. ఇందులో ఆమిర్‌ఖాన్ కొడుకు జునైద్ ఖాన్ హీరోగా నటించాడు. థాయ్ మూవీ వన్ డే ఆధారంగా ఈ బాలీవుడ్ మూవీ రూపొందగా సునీల్ పాండే దర్శకత్వం వహించాడు. ఈ ఏడాది బాలీవుడ్‌లో నిర్మాతలకు భారీగా నష్టాలను మిగిల్చిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ వస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

## బై ఎలక్షన్.. శేఖర్, జానీ మాస్టర్

# వర్గీయుల ఫైట్





టాలీవుడ్ డ్యాన్స్ మాస్టర్ అసోసియేషన్‌లో విభేదాలు రచ్చకెక్కాయి. అసోసియేషన్ వ్యవహారాల విషయంలో జానీ మాస్టర్ భార్య, ప్రస్తుత అధ్యక్షురాలు సుమలత ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ పది మంది సభ్యులు రాజీనామా చేశారు. నిధుల కేటాయింపు, సభ్యుల సంక్షేమం విషయంలో అభిప్రాయభేదాలు నెలకొన్నట్లు తెలిసింది. ఫెడరేషన్ అనుమతి లేకుండా సుమలత బై ఎలక్షన్స్ నిర్వహించడానికి సిద్ధమవగా వివాదం తీవ్రమైంది. దీంతో హైదరాబాద్‌లోని అసోసియేషన్ కార్యాలయం వద్ద ఆదివారం జానీ మాస్టర్, శేఖర్ మాస్టర్ టీమ్ మెంబర్స్ ఒకరిపై మరొకరు తీవ్రస్థాయిలో ఆరోపణలు చేసుకున్నారు. పోలీసులు చేరుకొని ఇరువర్గాలకు సర్దిచెప్పినట్లు సమాచారం. కాగా గతేడాది జరిగిన ఎన్నికల్లో సుమలత విజయం దక్కించుకున్నారు. అప్పటి నుంచే వారి మధ్య విభేదాలు మొదలైనట్లు సమాచారం.



# ప్లీజ్.. రేటు తగ్గించు

**విష్ణుప్రియకు ఓ నెటిజన్ రిక్వెస్ట్**

ఇన్‌స్టా సబ్‌స్క్రిప్షన్ వివాదం కారణంగా ఇటీవల వార్తల్లో నిలిచింది యాంకర్ విష్ణుప్రియ. ఈ వివాదం వల్ల ఆమె సబ్‌స్క్రైబర్లు రెట్టింపు అయ్యారు. సబ్‌స్క్రిప్షన్ల ద్వారా ప్రస్తుతం నెలకు రూ.29 లక్షల వరకు సంపాదిస్తోంది. ఈ క్రమంలో ఓ నెటిజన్ "సబ్‌స్క్రిప్షన్ రేటు తగ్గించండి. నేను మా ఫ్రెండ్స్ జాయిన్ అవుతాం. మాకు జాబ్స్ కూడా లేవు. ప్లీజ్" అంటూ విష్ణుప్రియను కోరాడు. దీనికి ఆమె "డబ్బులను వృథా చేసుకోకుండా చదువుపై దృష్టి పెట్టు అంటూ బదులిచ్చింది. ఇన్‌డైరెక్ట్‌గా సబ్‌స్క్రిప్షన్ రేటును తగ్గించేదిలేదని చెప్పింది. కాగా ఆమెకు ఇన్‌స్టా సబ్‌స్క్రైబర్లు 7400 మంది ఉన్నారు. నెలకు 390 వరకు ఛార్జ్ చేస్తోంది.



# జూబ్లీహిల్స్‌లో తమిళ హీరోపై కేసు

తమిళ హీరో ఆర్య చిక్కుల్లో పడ్డాడు. అతడిపై హైదరాబాద్‌కు చెందిన తాహెర్ స్టూడియో చీటింగ్ కేసు పెట్టింది. ఇంతకు ఏం జరిగిందంటే.. ఆర్య ప్రధాన పాత్రలో అనంతన్ కాడు పేరుతో ఓ మలయాళ మూవీ రూపొందింది. ఈ సినిమా షూటింగ్ కోసం తాహెర్ స్టూడియో నుంచి మేకర్స్ హై ఎండ్ డిజిటల్ కెమెరాలు, అడ్వాన్స్ లైటింగ్ ఎక్విప్‌మెంట్‌లను రెంట్‌కు తీసుకున్నారు. ఈ మూవీ జూన్‌లోనే రిలీజైనప్పటికీ ఆర్య అండ్ టీమ్ మాత్రం తాహెర్ స్టూడియోకు ఇవ్వాల్సిన కోటి ఎనభై లక్షల రెంట్ డబ్బులు చెల్లించలేదట. ఈ డబ్బులు అడిగినందుకు ఆర్యతో పాటు చిత్రబృందం బెదిరింపులకు పాల్పడినట్లు తాహెర్ స్టూడియో ప్రతినిధులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆర్యతో పాటు ఈ మూవీ నిర్మాత వినోద్, అసిస్టెంట్ కిషోర్‌లపై కేసు నమోదు చేసినట్లు సమాచారం.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.